RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 21 మార్చ్ 2026 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:245

# రూ.3,24,234 కోట్లతో తెలంగాణ బడ్జెట్ శాసన సభ లో ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క

**తెలంగాణ రాష్ట్ర రూ.3,24,234 కోట్లు ,రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లు**
**మూలధన వ్యయం రూ.47,267 కోట్లు**
**తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లు రాష్ట్ర వృద్ధి రేటు 10.2 శాతం**
**విద్యాశాఖకు 26,674 కోట్లు , వ్యవసాయ శాఖకు 23,179 కోట్లు**
**వైద్య శాఖకు 13,679 కోట్లు ,ఎస్సీ సంక్షేమానికి రూ.11,784 కోట్లు,**
**ఎస్టీ సంక్షేమానికి రూ.7,937 కోట్లు , బీసీ సంక్షేమానికి 12,511 కోట్లు,**
**అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ మార్చ్ 20తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం విలువ రూ.3,24,234 కోట్లుగా ఆయన వెల్లడించారు. రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లుగా, మూలధన వ్యయం రూ.47,267 కోట్లు, తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లుగా పేర్కొన్నారు. రాష్ట్ర వృద్ధి రేటు 10.2 శాతమని ప్రకటించారు.

ఈ బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు 26,674 కోట్లు, వ్యవసాయ శాఖకు 23,179 కోట్లు, విద్యుత్ శాఖకు 21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు 7,366 కోట్లు, పశు సంవర్ధక శాఖకు 1,529 కోట్లు, వైద్య శాఖకు 13,679 కోట్లు, కార్మిక శాఖకు 998 కోట్లు, పర్యాటక రంగానికి 1,224 కోట్లు, మహిళా శిశు సంక్షేమ శాఖకు 3,143 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.7,937 కోట్లు, బీసీ సంక్షేమానికి 12,511 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి రూ.3,769 కోట్ల చొప్పున కేటాయించారు.

అదేవిధంగా పట్టణాభివృద్ధి, పురపాలక శాఖకు రూ.17,907 కోట్లు, న్యాయశాఖకు రూ.2,367 కోట్లు, రవాణా శాఖకు రూ.12,759 కోట్లు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు రూ.33,688 కోట్లు, ఐటీ శాఖకు రూ.875 కోట్లు, పరిశ్రమల శాఖకు రూ.3,490 కోట్లు, చేనేతకు రూ.258 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.7,430 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు రూ.22,615 కోట్లు, రాజీవ్ యువ వికాసానికి రూ.6 వేల కోట్లు, శాంతిభద్రతలకు రూ.11,907 కోట్లు, గోదావరి పుష్కరాలకు రూ.500 కోట్ల చొప్పున కేటాయించినట్లు భట్టి తెలిపారు.



## ముస్లిం సోదరులకు సీఎం రేవంత్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు

రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖసంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ బడ్జెట్ అంకెల గారడీ – ఒక ఫెయిల్డ్, ఫాల్స్, ఫ్యాన్సీ బడ్జెట్!

బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు

వార్తా 3 లో

## అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్..

### బడ్జెట్ ప్రతులను చింపిపారేసిన ప్రతిపక్ష సభ్యులు చెవులో పులు పెట్టుకొని నిరసన

హైదరాబాద్ మార్చ్ 20 : తెలంగాణ అసెంబ్లీలో ఇవాళ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా మోసమని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మండిపడింది. బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు బడ్జెట్ ప్రతులను చింపిపారేశారు. అనంతరం సభ నుంచి వాకౌట్ చేశారు. దాంతో అసెంబ్లీలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌కు నిరసనగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ప్రారంభించగానే.. బీఆర్ఎస్ సభ్యులు వినూత్న రీతిలో తమ నిరసన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ప్రజలను 'చెవిలో పూలు' పెట్టి మోసం చేస్తోందంటూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు




తమ చెవుల్లో పూలు పెట్టుకుని సభ నుంచి బయటికి వచ్చారు.ముందుగా బడ్జెట్ ప్రసంగం మొదలవగానే.. ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ముఖ్యంగా 'ఆరు గ్యారంటీల' అమలు తీరుపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం సభ నుంచి బయటికి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ఎంట్రీ వద్దకు చేరుకుని ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.'తులం బంగారం మోసం మోసం' అని నినాదాలు చేస్తూ ప్రభుత్వం పేద మహిళలను వంచించిందని విమర్శించారు. 'రెండు లక్షల ఉద్యోగాలు మోసం మోసం' అని నినదిస్తూ యువతకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు. ఇక 'బడ్జెట్ మోసం మోసం' అని నినాదాలు చేస్తూ ఈ బడ్జెట్‌లో పేదలకు, రైతులకు, మహిళలకు ఎలాంటి న్యాయం జరగలేదని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్రంలో విపత్తుల శిక్షణా కేంద్రం

డిజాస్టర్ మేనేజిమెంట్‌పై సమీక్ష నిర్వహించిన... మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వార్తా 2 లో



## ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లలో వెయ్యి కోట్ల స్కాం: హరీశ్‌రావు

వార్తా 2 లో

## సీఎం రేవంత్ ను కలిపిన కొత్త విప్ లు





హైదరాబాద్ కొత్తగా శాసన సభ, శాసన మండలిలో విప్ లు గా నియమితులైన నేపథ్యంలో శాసన సభ్యులు వేముల వీరేశం, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, విజయరమణారావు, శాసన మండలి సభ్యులు బల్మూరు వెంకట్, అద్దంకి దయాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాబలం

21 మార్చ్ 2026 శనివారం


## ముందస్తు చర్యలతో భారత్ స్థిరం

గల్ఫ్ యుద్ధం కారణంగా అత్యంత ప్రభావితం అయ్యే దేశాల్లో భారత్ కూడా ఒకటి. మన దేశంలో చమురు, ఎల్‌పీజీ వినియోగం పెరిగిన కారణంగా మన గల్ఫ్ దేశాలపై ఆధారపడి ఉన్నాం. దీంతో మనం కూడా ప్రభావితం అవుతున్నాం. 90 శాతం చమురు, ఎల్‌పీసీ 60 శాతం, ఎల్ఎన్‌జీ 50 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పూర్తిగా గల్ఫ్‌గా, చమురు ఉత్పత్తి దేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నా. బ్యాదల్ మాండెల్, ఆర్మ్యాజ్ జలసంధిలో ఇబ్బందులు వచ్చినా ప్రభావితం అవుతున్నాం. కానీ తట్టుకుని నిలబడుతున్నాం.భారత్ గల్ఫ్ దేశాల నుంచి 90% క్రూడ్ ఆయిల్, 60% ఎల్‌పీజీ, 50% ఎల్ఎన్‌జీ దిగుమతి చేస్తోంది, ఇది రోజువారీ వినియోగాన్ని 5 మిలియన్ బ్యారెల్లకు చేర్చింది. బ్యాబ్ ఎల్ మండబ్, స్ట్రెయిట్ ఆఫ్ హోర్మ్యాజ్ జలసంధుల్లో దాడులు జరిగినా, రోజుకు 7?8 మిలియన్ బ్యారెళ్ల సరఫరా దెబ్బతింటుంది. ధరలు 20% పెరిగి బ్యారెల్‌కు 95 డాలర్లు దాటింది. దీని వల్ల దిగుమతి ఖర్చు వారానికి రూ.15 వేల కోట్లు పెరిగింది. భారత్ ముందస్తున ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. ఎక్కువ నిల్వలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 25 రోజులకు సరిపోయే క్రూడ్ నిల్వలు, ఎల్‌పీజీ 30 రోజులకు, పెట్రోల్, డీజిల్ 25 రోజులకు, ఎల్ఎన్‌జీ పది రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి. వీటిని జాగ్రత్తగా వాడుకోవడం ద్వారా ప్రస్తుతం క్రైసిస్ నుంచి బయటపడే వీలు ఉంటుంది.భారత్ మూడు రకాలుగా ప్రయత్నం చేస్తోంది. వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందిస్తోంది. రష్యా నుంచి 30 బిలియన్ బ్యారెళ్ల ఇంధనం దిగుమతి చేసుకుంటున్నాం. అంగోలా నుంచి 3.4 మిలియన్ బ్యారెళ్లు, కాంగో నుంచి 1.3 మిలియన్ బ్యారెళ్ల ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నాం. వీటిద్వారా మనపై యుద్ధ ప్రభావం తగ్గించుకుంటున్నాం. ఒక దేశంపై ఆధారపడకుండా 40 దేశాల నుంచి చమురు కొంటున్నాం. ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న గల్ఫ్ దేశాల నుంచి 70 శాతం చమురు ఆగిపోయింది. అయినా ఇబ్బంది లేదు. దౌత్యపరంగా ఇరాన్‌తో మాట్లాడడంతో మన ఓడలు సురక్షితంగా భారత్‌కు వస్తున్నాయి.మోదీ అదికారంలోకి వచ్చాక మన స్ట్రాటజిక్ రిజర్వులు పెంచేందుకు ఇండియన్ స్టాటజిక్ పెట్రోలియం రిజర్వ్ లిమిటెడ్ అనే కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. దేశంలో మూడు ప్రాంతాల్లో చమురు నిల్వ చేస్తోంది. అండర్‌గ్రౌండ్‌లో పెద్ద ఎత్తున చమురు నిల్వలు చేస్తోంది. భూమి ఉపరితలం నుంచి 500 మీటర్ల లోపల స్టోరేజీ కెపాసిటీ ఉంది. 10 ఏళ్ల క్రితం విశాఖపట్టణంలో ఏర్పాటు చేశారు. తర్వాత తమిళనాడులోని పాదూర్‌లో రిజర్వులు ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని మంగళూరులో కూడా నిర్వలు ఏర్పాటు చేశారు. విశాఖపట్టణంలో 60 మిలియన్ టన్నుల నిల్వల సామర్థ్యం ఉంది. మంగళూరులో 20 వేల టన్నులు, పాదూరులో కూడా 20 వేల టన్నులు నిల్వ సామర్థ్యం ఉంది.వార్షికంగా మనకు 31 మి.టి ఎల్‌పీజీ అవసరం ప్రస్తుతం 20% కొరత ఉన్నా, కమర్షియల్ (హోటల్స్, ఇండస్ట్రీలు) వాడకంపై 25% కోత పెట్టి 80% గృహావసరాలు (10 మి.టి.) రక్షించారు. 2014లో మోదీ అధికారంలోకి వచ్చాక గ్యాస్ కనెక్షనుల గణనీయంగా ఇచ్చారు. ప్రస్తుతం 33 కోట్ల కనెక్షన్లు ఉన్నాయి. బాటలింగ్ స్టేషన్లు 23 మెట్రిక్ టన్నులకు పెంచారు. ఈ స్టేషన్లు 186 నుంచి 210కి పెంచాం. ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు 13 వేల నుంచి 25 వేలకు పెరిగారు. వాడకం పెరిగింది. అందుకు తగినట్లుగా ఉజ్వల్ యోజన కింద గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. ఒడిదుడుకులు ఉన్నా భారత్ తట్టుకుంటోంది.మిగతా దేశాలతో పోలిస్తే మనం ప్రభావితం కావడం లేదు. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ మాత్రం తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. మోదీ ప్రభుత్వ ముందచూపు ఇప్పుడు మనల్ని సురక్షితంగా ఉంచింది.

పెరుగుతున్న ఇంధన ధరలు, అంతర్జాతీయ మార్కెట్‌లో మారుతున్న పరిణామాల నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. గ్యాస్ వినియోగాన్ని పొదుపుగా చేయాలని ఆమె చేసిన సూచనలు ఆసక్తిని రేపుతున్నాయి. ప్రజలు గ్యాస్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలని, పొదుపు పాటించాలని కోరారు. ఇది కేవలం ఆర్థిక పొదుపు కోసమే కాకుండా, దేశ ఇంధన భద్రత దృష్ట్యా కూడా అవసరమని ఆమె పేర్కొన్నారు.ఉక్రెయిన్-రష్యా, ఇరాన్-అమెరికా మధ్య జరుగుతున్న ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా సహజ వాయువు సరఫరాపై ప్రభావం పడింది. దిగుమతి చేసుకునే గ్యాస్ ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వంపై భారం పడుతోంది. దేశీయంగా గ్యాస్ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలంటే వినియోగదారులు కూడా తమ వంతు బాధ్యతగా అనవసర వినియోగాన్ని తగ్గించాలని ఆమె సూచించారు. వంట గ్యాస్ పై ఆధారపడటం తగ్గించి, సౌర శక్తి లేదా ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల వైపు ప్రజలు మళ్లాలని ఆమె కోరారు.పారిశ్రామిక రంగంలో కూడా గ్యాస్ వాడకంలో అత్యాధునిక సాంకేతికతను వాడి వృథాను అరికట్టాలని ఆమె కోరారు. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు సామాన్యుడికి భారంగా మారాయని, ఇలాంటి సమయంలో వినియోగం తగ్గించుకోమనడం ఎంతవరకు సమంజసం అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే, భవిష్యత్ అవసరాల దృష్ట్యా పొదుపు పాటించడం మంచిదేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం నుంచి వచ్చిన ఈ సూచన, రాబోయే రోజుల్లో ఇంధన కొరత ఏర్పడే అవకాశం ఉందనే సంకేతాన్ని ఇస్తోంది. అటు ప్రభుత్వం సబ్సిడీల భారాన్ని తగ్గించుకోవాలని చూస్తుంటే, ఇటు సామాన్యుడు మాత్రం ధరల సెగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు

## వార్షిక బడ్జెట్
## నల్ల పోచమ్మకు ప్రత్యేక పూజలు జరిపి ఉప ముఖ్యమంత్రి





హైదరాబాద్ రాష్ట్ర శాసనసభలో 2026-27 వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతన్న సందర్భంగా ప్రజాభవన్ లో నల్ల పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతులను అమ్మవారి ముందుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్వహించారు. అనుకున్నమేర రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం సమకూరి సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత ఎక్కువగా చేరాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం అంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. అనంతరం బడ్జెట్ ప్రతులతో శాసనసభలో జరుగుతున్న మంత్రిమండలి సమావేశానికి ఉప ముఖ్యమంత్రి బయలుదేరారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్రంలో విపత్తుల శిక్షణా కేంద్రం



హైదరాబాద్ :- అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శిక్షణా కేంద్రాన్ని (SIDM) ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సంబంధిత విభాగాల నుంచి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసుకొని కార్యాచరణ రూపొందించాలని సూచించారు. దీనిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలకు విపత్తు నిర్వహణపై ఒకే విధమైన శిక్షణను అందించడం, శాస్త్రీయ పద్ధతుల ద్వారా ప్రాణ నష్టాన్ని, ఆర్థిక నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించడం, క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా జిల్లాల్లో విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం. విపత్తుల నివారణకు సంబంధించి ఇది ఒక అత్యున్నత పరిశోధన మరియు పాలసీ సపోర్ట్ కేంద్రంగా పనిచేస్తుందని అన్నారు.

శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ఫైర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో మంత్రి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు కేవలం సహాయక చర్యలకే పరిమితం కాకుండా, ముందస్తు సన్నద్ధతతో నష్టాన్ని తగ్గించే లక్ష్యంతో 'స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్' (SIDM) ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. విపత్తుల నిర్వహణలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి కచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్ టైమ్ మానిటరింగ్, సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్‌లు, హైస్పీడ్ బోట్లు వంటివాటిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దానకిశోర్ , అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమీషనర్ రంగనాథ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి, స్పెషల్ పోలీస్ బెటాలియన్ అడిషనల్ డిజీ సంజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లలో వెయ్యి కోట్ల స్కాం: హరీశ్‌రావు



హైదరాబాద్ మార్చ్ 20 ;ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లలో స్కాంలు కొనసాగుతున్నాయని హరీశ్‌రావు ఆరోపించారు. రిటైర్డ్ ఉద్యోగులను పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి స్కాంలు చేస్తున్నాడని అన్నారు. అందులో సీఈ, ఈఎన్‌సీ అందరూ రిటైర్డ్ వాళ్లే ఉన్నారని తెలిపారు.నాలుగైదు స్కూళ్లను ప్యాకేజీ చేసి అన్యాయాలకు తెర తీశారని హరీశ్‌రావు మండిపడ్డారు. వీటి టెండర్లలో రూ.1000 కోట్ల స్కాం జరిగిందని అన్నారు. ఇందులో బీజేపీ వారికి ఒకటి, రెండు ప్యాకేజీలు దక్కాయని తెలిపారు. సమయం వచ్చినప్పుడు ఆ వివరాలన్నీ బయటపెడతామని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 76 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు టెండర్లు పూర్తి చేయగా, అందులో ఒక్కటంటే ఒక్కటి కూడా బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలున్న 26 నియోజకవర్గాలకు ఇవ్వలేదని హరీశ్‌రావు తెలిపారు. కక్షపూరితంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు స్కూళ్లు మంజూరు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు, అలాగే కొందరు బీజేపీ ఎమ్మెల్యేలకు మాత్రం స్కూళ్లు కేటాయించారని తెలిపారు.ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల టెండర్లలో భారీ అవినీతి జరుగుతోందని హరీశ్‌రావు అన్నారు. కాంట్రాక్టర్లు ఆర్గనైజ్డ్ రింగ్ గా అయ్యి పనులను పంచుకుంటున్నారని అన్నారు. 76 స్కూళ్లకు సంబంధించిన ప్రతి టెండర్ కి ఎక్సెస్ ధర కోట్ చేసి దక్కించుకున్నారని తెలిపారు. టెండర్లలో కనిష్టంగా 4.59% నుంచి గరిష్టంగా 4.96% ఎక్సెస్‌తో, నిబంధనల ప్రకారం 5% దాటకుండా పక్కా ప్లాన్‌తో కొల్లగొట్టారని విమర్శించారు. ఒక్కో స్కూలుకు రూ. 250 కోట్లు కేటాయించగా, అందులో సివిల్ వర్క్స్ కోసమే సుమారు రూ. 150 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారని చెప్పారు. 76 స్కూళ్లకు సంబంధించి ప్రభుత్వ అంచనా వ్యయం రూ. 10,199.54 కోట్లు కాగా, కాంట్రాక్టర్లు దాన్ని రూ. 10,693.55 కోట్ల ఎక్సెస్‌తో దక్కించుకున్నారని అన్నారు. అంటే కేవలం ఈ టెండర్ల ద్వారా సుమారు రూ. 494 కోట్లు ప్రజాధనాన్ని అదనంగా దోచిపెడుతున్నారని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తో పాటు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నియోజకవర్గం మధిరల్లో అత్యధికంగా 4.95% ఎక్సెస్ ధరకు టెండర్లు కేటాయించడం పలు అనుమానాలకు కలిగిస్తున్నాయని హరీశ్‌రావు అన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నియోజకవర్గంలో 4.95 ఎక్సెస్.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గం హుజూర్ నగర్ లో 4.95 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గం హుస్నాబాద్ లో 4.95 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని.. మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గం కొల్లాపూర్ లో 4.77 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని చెప్పారు. మంత్రి కొండా సురేఖ నియోజకవర్గం వరంగల్ ఈస్ట్ లో 4.99 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారన్నారు. మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గం నల్గొండలో 4.87 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గం ఖమ్మంలో 4.95 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని తెలిపారు. మంత్రి సీతక్క నియోజవర్గం ములుగులో 4.95 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని పేర్కొన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ నియోజకవర్గం ఆంథోల్ లో 4.99 కు ఎక్సెస్ టెండర్ ఇచ్చారని.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నియోజకవర్గం వికారాబాద్ లో 4.89 కు ఎక్సెస్ టెండర్ ఇచ్చారని.. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నియోజకవర్గం మంథనిలో 4.89 కు ఎక్సెస్ టెండర్ ఇచ్చారని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి వాడుతున్న వాహనం ఖూా= కంపెనీ పేరు మీదనే ఉంటుందని హరీశ్‌రావు తెలిపారు. ఆశ్చర్యకరంగా ముఖ్యమంత్రి నియోజకవర్గంతో పాటు ఏకంగా 9 స్కూళ్ల టెండర్లను ఈ ప్రభుత్వం అదే ఖూా= సంస్థకు కట్టబెట్టిందని పేర్కొన్నారు. మంత్రుల నియోజకవర్గాల్లోనే ఎక్కువ ధరకు టెండర్లు ఖరారు కావడం ఈ కుంభకోణానికి నిదర్శనమని చెప్పారు.నాడు కేసీఆర్ పదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఏనాడూ రాజకీయ పక్షపాతం చూపలేదని గుర్తుచేశారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు సమానంగా ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. మిషన్ కాకతీయ మొదటి దశ నుంచే, మిషన్ భగీరథ, బీసీ,మైనార్టీ గురుకులాలు ఇలా ఏ పథకమైనా 119 నియోజకవర్గాలకు సమానంగా ఇచ్చారని అన్నారు మెడికల్ కాలేజీలను అన్ని జిల్లాలకు ఇస్తూ, నేటి కాంగ్రెస్ మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గానికి కూడా ఇచ్చామని తెలిపారు.దళిత బంధు లాంటి గొప్ప పథకాన్ని ప్రతిపక్ష నేతగా ఉన్న భట్టి విక్రమార్క నియోజకవర్గమైన మధిర చింతకాని నుంచే పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఘనత కేసీఆది అని హరీశ్‌రావు కొనియాడారు. అభివృద్ధిని సమానంగా చూసిన బీఆర్ఎస్ ఎక్కడ? కేవలం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారన్న అక్కసుతో 26 నియోజకవర్గాలకు స్కూళ్లను ఆపేసిన మీరెక్కడ? అని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణంలో జరిగిన ఈ వందల కోట్ల టెండర్ల కుంభకోణంపై శాసనసభలో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని అన్నారు. నా దగ్గర ఈ స్కామ్ కు సంబంధించి ఇంకా పూర్తి ఆధారాలు, వివరాలు ఉన్నాయని.. వాటన్నింటినీ అసెంబ్లీ సమావేశాల్లో సభ సాక్షిగా బయటపెడతానని స్పష్టం చేశారు.

# బడ్జెట్లో విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం...

**కేవలం 8.22%శాతం నిధుల కేటాయింపుతో చేతులు దులుపుకున్న ప్రభుత్వం.**

**ఏబివిపి బషీర్బాగ్ నగర కార్యదర్శి సురేందర్**

**ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు నిరసనగా బడ్జెట్ పత్రాలను దహనం చేయడం జరిగింది.**

హైదరాబాద్ మార్చ్ 20 ;అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నిజాం కళాశాలలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు నిరసనగా బడ్జెట్ పత్రాలను దహనం చేయడం జరిగింది. విద్యారంగానికి కేవలం 8.22% శాతం నిధులను మాత్రమే కేటాయించడం పట్ల బషీర్బాగ్ నగర కార్యదర్శి సురేందర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు అంజన్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల అవసరాలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. సరైన వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యావ్యవస్థ బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, దీక్షిత్, రాహుల్, నితిన్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా ఎన్.వి.ఎస్.ప్రభాకర్ శుభాకాంక్షలు



హైదరాబాద్ మార్చ్ 20 మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ప్రభాకర్, ఆయనను కలిసి శాలువా కప్పి కమలపువ్వుతో శుభాకాంక్షలు తెలిపారు. ఇలాగే ఆయురారోగ్యలతో ఉంటూ నిండు నూరేళ్లు జీవించాలని ఎన్.వి.ఎన్.ప్రభాకర్ ఆకాంక్షించారు.

# జాతి జనగణలో బీసీ కుల గణన చేపట్టాలనీ ఈనెల 23న ఢిల్లీలో బిసిల మహాదర్నా

**వాల్ పోస్టర్స్ ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

**బీసీ కుల గణన జరిగి,బీసీ రిజర్వేషన్లు పెంచే వరకు డిల్లి పై పోరాటం ఆగదు**

**బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి హెచ్చరిక**

హైదరాబాద్ మార్చ్ 20 ;జనగణన లో బీసీ కులగనన చేపట్టాలనీ, తెలంగాణ రాష్ట్రంలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని పార్లమెంట్ లో ఆమోదించాలనే ప్రధాన డిమాండ్ తో మార్చ్ (ఈనెల) 23న బీసీల ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద మహాదర్నా చేపట్ట నున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.శుక్రవారం కాచిగూడలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అద్యక్షతన 20 బిసి సంఘాలు,30 బిసి కుల సంఘాల అతి ముఖ్యమైన సమావేశం జరిగింది,ఈ సందర్భంగా బిసిల చలో ఢిల్లీ మహాదర్నా కార్యక్రమం సంభందించిన వాల్ పోస్టర్స్ ను జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి మీడియాతో మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా సమగ్ర కులగనను చేపట్టాలని బీసీలు ఉద్యమాలు చేపడితే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి ఏప్రిల్ 30,2025న జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో జాతీ జన గణనలో సమగ్ర కులగన చేపడతామని ప్రకటించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు అలాగే బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టంనీ కేంద్ర ప్రభుత్వానికి పంపించి సంవత్సరాల కాలం గడిచినప్పటికీ ఇంతవరకు బీసీ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ఆమోదించలేదన్నారు. ఇంటింటి లెక్కింపులో బీసీ కుటుంబాల లెక్కింపు, బీసీ రిజర్వేషన్ల పెంపు పై జరుగుతున్న ఈ భారీ మహాధర్నాకు ఆఖిలపక్ష పార్టీల నేతలు అహ్వానించామ న్నరు, ఈ దర్నా కు దేశంలోని 29 రాష్ట్రాల నుండి బీసీలంతా పెద్ద ఎత్తున కదిలి వచ్చి విజయవంతం చేయాలని కుందారం గణేష్ చారి పిలుపు ఇచ్చారు.ఈ సమావేశం లోగుజ్జ క్రిష్ణ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, బీసీ మేధావుల ఫోరం అధ్యక్షులు ప్రొఫెసర్ సంఘానీ మల్లేశ్వర్, బిసి డెమోక్రటిక్ జేఏసీ చైర్మన్ కోల జనార్దన్, సంచార జాతుల సంఘం అధ్యక్షులు కాటేపల్లి వీరస్వామి, నందగోపాల్, , శివమ్మ, గూడూరు భాస్కర్ మేరు, వాణీ, వేణు తదితేరులు పాల్గోన్నారు.



# మందుల శామ్యూల్ ఇంటి పై బీజేపీ నేతల దాడిని ఖండించిన మాదిగ జాగృతి సంఘం



హైదరాబాద్ మార్చ్ 20తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటి పై బీజేపీ నేతల దాడిని మాదిగ జాగృతి సంఘం(ఎంజేఎస్) తీవ్రంగా ఖండించింది.శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాదిగ జాగృతి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భీంరావు మహరాజ్, గేటర్ హైదరబరద్ జిల్లా ఇంచార్జ్ లింగ స్వారు మహారాజ్ లు మాట్లాడుతూ ఒక మాదిగ జాతి ప్రజాప్రతినిధి అనే ఉద్దేశంతోనే తన పై ఈ దాడి జరిగిందని వారు పేర్కొన్నారు.అతనిని తీవ్రమైన పదజాలంతో దుర్భాషలాడుతూ ఇంటి పై దాడి చేసారు, ఒక మీూా అయినప్పటికీ తనపైనే దాడి జరిగింది అంటే మరి సామాన్యులైన మాదిగల పరిస్థితి ఏంటి..? ఇది అత్యంత ఆందోళనకరమైన విషయం. ఇది కేవలం వ్యక్తిగత భద్రతకు మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థకు కూడా తీవ్రమైన ముప్పు ఉంది. ఇలాంటి హింసాత్మక చర్యలు సమాజంలో భయాందోళనలు సృష్టిస్తాయి. దళిత -నాయకులపై ఈ విధమైన దాడులు అసహ్యకరమైనవి, అంగీకరించలేనివి. ఈ ఘటన వెనుక ఉన్న దుండుడగులను వెంటనే అరెస్ట్ చేసి, వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని "మాదిగ జాగృతి సంఘం" తరఫున వారు డిమాండ్ చేసారు.ఒక అధికార పార్టీ దళిత ఎమ్మెల్యే కి ఇంత ఘోరమైన అవమానం జరుగుతుంటే ముఖ్యమంత్రి స్పందించకపోవడం చాలా దారుణం అని అన్నారు. మందుల శామ్యూల్ తగిన భద్రత కల్పించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని వారుం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# కాంగ్రెస్ బడ్జెట్ అంకెల గారడీ - ఒక ఫెయిల్డ్, ఫాల్స్, ఫ్యాన్సీ బడ్జెట్!

## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు



హైదరాబాద్ మార్చ్ 20 )తెలంగాణ అసెంబ్లీలో ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ అత్యంత నిరాశాజనకంగా ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు విమర్శించారు. ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బహుశా పొరపాటున గత ఏడాది బడ్జెట్ నే చదివారేమో అన్న అనుమానం కలుగుతోందని, ఎందుకంటే పోయినసారి బడ్జెట్ కన్నా ఇందులో పెద్దగా మార్పులు చేర్పులు ఏమీ లేవని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటినా, ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో, ఎక్కడ అభివృద్ధి జరిగిందో చెప్పుకోవడానికి ఒక్క రిజల్ట్ కూడా లేకపోవడం బాధాకరమన్నారు.ముఖ్యంగా విద్యా రంగానికి ఈ బడ్జెట్లో తీరని అన్యాయం జరిగిందని రాంచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా రంగానికి గత ఏడాది కంటే రూ. 1000 కోట్లు పెంచినట్లు చూపిస్తున్నా, ఓవరాల్ బడ్జెట్లో దీని వాటా కేవలం 8 శాతం మాత్రమేనని గుర్తు చేశారు. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ (13%), బీహార్ (21%) తమ బడ్జెట్లో విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతలో సగం కూడా తెలంగాణ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. 'ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీలు' అని గొప్పలు చెప్పడం తప్ప, విద్యా వ్యవస్థను మెరుగుపరిచే ఒక్క ప్రయత్నం కూడా కనిపించడం లేదన్నారు.ఆరోగ్య రంగం విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అట్టడుగున ఉందని నిలదీశారు. ఆరోగ్యశ్రీ బకాయిలే ఇంకా చెల్లించలేని రేవంత్ ప్రభుత్వం, పెన్షన్లు, ఇతర బెనిఫిట్లను కూడా ఆరోగ్యశ్రీ డిపార్ట్మెంట్కే అప్పగించడం అంటే ఆ సంస్థను కూడా దివాళా తీయించడమేనని హెచ్చరించారు. అభివృద్ధి ఎక్కడ జరుగుతుందో చెప్పకుండా 'ఫ్యూచర్ సిటీ' అని ఫ్యాన్సీ పేర్లతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన ఘనతగా చెప్పుకుంటున్న ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ అన్నీ కేంద్రంలోని నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు, 'మేక్ ఇన్ ఇండియా', 'స్టార్టప్ ఇండియా' పథకాల వల్ల వచ్చినవేనని స్పష్టం చేశారు. రీజనల్ రింగ్ రోడ్ (RRR), దాని పక్కన వచ్చే రీజనల్ రింగ్ రైల్ కూడా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఫండింగ్ అని, కేవలం భూసేకరణ తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని ఎండగట్టారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+బీ-=జు+ూా) స్థానంలో, 'వికసిత భారత్-2047' దార్శనికతకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం "వికసిత్ భారత్ -- రోజ్ గార్ అజీవికా మిషన్ (గ్రామీణ)" (VB-GRAM JI) చట్టం--2025ను తీసుకువచ్చింది. ఈ నూతన చట్టం ద్వారా లబ్ధిదారులకు నేరుగా రూపాయికి రూపాయి అందుతుందని ఆయన వెల్లడించారు. గతంలో కాంగ్రెస్ ప్రధాని రాజీవ్ గాంధీ గారే స్వయంగా కేంద్రం రూపాయి పంపిస్తే.. లబ్ధిదారులకు చేరేసరికి 15 పైసలు మాత్రమే మిగులుతున్నాయని అన్నారని గుర్తు చేస్తూ, నేడు నరేంద్ర మోదీ గారి పాలనలో ఆ పరిస్థితి లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పంపే ప్రతి పైసా నేరుగా పేదవాడి ఖాతాకే చేరుతోందని అన్నారు.రైతుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్ధాలు ఆడుతోందని రాంచందర్ రావు మండిపడ్డారు. ఐదు దఫాలుగా రైతు భరోసా ఇవ్వాల్సి ఉండగా, సరిగ్గా ఇవ్వకుండా.. ఇంకా ప్రతి రైతుకు ఇంకా సుమారు ఎకరాకు రూ. 45,000 కి పైగా బాకీ పడి ఎగ్గొట్టారని విమర్శించారు. నిరుద్యోగులకు ఇస్తామన్న రూ. 4000 నిరుద్యోగ భృతి కానీ, మహిళలకు ఇస్తామన్న రూ. 2500 ఆర్థిక సాయం గురించి కానీ ఈ బడ్జెట్లో ఎక్కడా కనిపించడం లేదన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు సంబంధించి ఈ బడ్జెట్లో చోటు లేకపోవడం ప్రజలను వంచించడమేనన్నారు.కాంగ్రెస్ సర్కారు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూలగొట్టడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ కాలంలో సంజయ్ గాంధీ ఢిల్లీలో తుర్క్మాన్ గేట్ వద్ద పేదల ఇళ్లు కూలగొట్టిన 'మైండ్ సెట్' తోనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని దుయ్యబట్టారు. మూసీ ప్రాజెక్ట్ వ్యయం రెండు రోజుల్లోనే రూ. 5000 కోట్ల నుండి రూ. 7000 కోట్లకు ఎలా పెరిగిందని రాంచందర్ రావు నిలదీశారు. ఇదంతా ఒక ప్లానింగ్ లేని విధానమని, కేవలం దోచుకోవడానికేనని ఆరోపించారు.దేవాలయాల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని రాంచందర్ రావు విమర్శించారు. అర్చకుల వేతనాలు పెంచాలని, ధూప దీప నైవేద్యాలకు బడ్జెట్ పెంచాలన్న డిమాండ్లను పట్టించుకోకుండా, కేవలం మైనారిటీ బడ్జెట్ను రూ. 700 కోట్లు పెంచడం ఓటు బ్యాంక్ పాలిటిక్స్ లో భాగమేనన్నారు. హైదరాబాద్ నగరాన్ని మూడు ముక్కలు చేసి జీహెచ్ఎంసికి బడ్జెట్ కేటాయించకుండా అభివృద్ధి ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. ఓవరాల్గా ఈ బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, పేదలకు దూరంగా ఉన్న ఈ 'ఫెయిల్డ్ బడ్జెట్' ను బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని రాంచందర్ రావు గారు స్పష్టం చేశారు.

# బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శిగా దండుగుల కృష్ణ



హైదరాబాద్ మార్చ్ 20 ; బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శిగా దండుగుల కృష్ణ నియమితులయ్యారు ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో దేశంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అందుకు పార్లమెంట్లో బిల్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం మూలంగా అనేకమంది పేద బీసీ విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఫీజు బకాయిలను లను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం దండుగుల కృష్ణ మాట్లాడుతూ తనపై గల నమ్మకంతో తనకు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శిగా నియమించిన ఆర్.కృష్ణయ్యకు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డా.ర్యాగ అరుణ్ కుమార్ అలాగే తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి భీమ్రాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో రాజేందర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలంలో తీవ్ర విషాదం.. దర్శనార్థం వచ్చిన ఐదుగురు యువకులు గల్లంతు



భద్రాచలం, మార్చి 20 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో తీవ్ర విషాదం నెలకొంది. శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనార్థం వచ్చిన ఐదుగురు యువకులు భద్రాచలంలో ఉంటున్న వారిద్దరి స్నేహితులతో కలిసి ఏడుగురు విద్యార్థులు గోదావరి నదిలో స్నానానికి దిగగా అందులో ఐదుగురు విద్యార్థులు గల్లంతయ్యారు. ఈ సంఘటన భద్రాచలం శివారులోని వేలేరు ప్రాంతంలో చోటుచేసుకుంది. బయటపడ్డ విద్యార్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి రామయ్యను దర్శించుకోవడానికి ఐదుగురు యువకులు భద్రాచలం వచ్చారు. అనంతరం పట్టణ శివారులోని వేలేరు ప్రాంతంలో ఉన్న గోదావరి నదిలో స్నానాలు చేయడానికి దిగారు. నది ప్రవాహం లోతుగా ఉండటంతో ఒక్కసారిగా ఐదుగురు యువకులు నీటిలో కొట్టుకుపోయారు. గల్లంతైన వారి వివరాలు సతీశ్, నవదీప్, తేజజ్ఞ, అభిరామ్, శ్రీకర్ గా గుర్తించారు. వీరితో పాటు ఉన్న మిగతా ఇద్దరు యువకులు సురక్షితంగా బయటపడి సమాచారాన్ని అందించారు.

# దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత ఆందోళనకరం: కేంద్ర ప్రభుత్వం

ఎల్పీజీ సంక్షోభంపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న గ్యాస్ కొరతపై ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. బ్లాక్ మార్కెటింగ్ అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టిందని, ఒక్కరోజే 6 వేల చోట్ల దాడులు నిర్వహించారు. తెలంగాణ కూడా 1000 ప్రాంతాల్లో గ్యాస్ ఏజెన్సీల్లో సోదాలు జరిగాయని తెలిపింది. ప్రత్యామ్నాయంగా ఖఔఉ కనెక్షన్లు వినియోగించాలని సూచిస్తూ, అవసరమైతే బొగ్గు, కిరోసిన్ పొయ్యిలు ఉపయోగించాలని తెలిపింది. రాష్ట్రాలు బొగ్గు నిల్వలు పెంచాలని ఆదేశించింది.

## గర్భస్థ శిశు లింగ నిర్ధారణపై కఠిన చర్యలు

### డాక్టర్ సి.ఉమా గౌరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 20:జిల్లా వైద్య ఌ ఆరోగ్యశాఖ అధికారి డా.సి.ఉమా గౌరి మరియు జిల్లా స్థాయి సలహా కమిటీ చైర్మన్,డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైజరీ కమిటి సభ్యులతో సమావేశమయ్యారు.

గర్భధారణ పూర్వ మరియు గర్భస్త్ర పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం 1994 ఌ రూల్స్ 1996క్రింద అల్ట్రాసౌండ్ సోనోగ్రఫీ కేంద్రాలు, జన్యు సలహా కేంద్రాలు, జన్యు ప్రయోగశాలలు మరియు ఇమేజింగ్ కేంద్రాల స్థాపన కోసం దరఖాస్తు చేస్తున్న కొత్త సంస్థల ఆమోదంపై చర్చించడానికి సమావేశం అయ్యారు.వారు ఇప్పటికే ఉన్న కేంద్రాల పునరుద్ధరణలను కూడా ప్రస్తావించారు మరియు చట్టం యొక్క ఖచ్చితమైన అమలు కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

జిల్లా స్థాయి సలహా కమిటీ తాజా సంస్థలు మరియు పునరుద్ధరణల కోసం దరఖాస్తులను చర్చించి ఆమోదించింది. గర్భధారణ పూర్వ మరియు గర్భస్త్ర పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం1994 ఌ రూల్ 1996 యొక్క కచ్చితంగా అమలు కోసం కమిటీ సభ్యులు విలువైన సలహాలు అందించారు.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఌ ఆరోగ్య అధికారి డా.సి ఉమాగౌరి మాట్లాడుతూ,ప్రైవేట్ హెల్త్ ఫెసిలిటీలో ఇప్పటివరకు నమోదు కాని సౌకర్యాలలోలింగ నిర్ధారణ నిర్వహించడం లేదా సహాయం చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు, అబ్బాయి లేదా అమ్మాయి లింగ ఎంపిక నిషేధించబడింది మరియు చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహిస్తుంది. అంతేకాకుండా, చట్టంలో పేర్కొన్న వాటి కోసం కాకుండా ఇతర ప్రయోజనాల కోసం లింగ నిర్ధారణ పరీక్షలు డయాగ్నస్టిక్ టెక్నిక్‌లను అమలు చేయకూడదని హెచ్చరించారు.

ఈ సమావేశంలోడాక్టర్ గురు భార్గవ్ శిశు వైద్యుడు, సభ్యుడుడాక్టర్ స్వర్ణలత, గైనకాలజిస్ట్, సభ్యురాలుడాక్టర్ డి స్వర్ణలత, జన్యు శాస్త్రవేత్త, సభ్యురాలుశ్రీ కుమార కృప, ఎన్జీఓ కాప్ర డీఎం, సభ్యులుశ్రీమతి హైమవతి, ఎన్జీఓ,సభ్యురాలు సమావేశానికి పాల్గొన్నారు.

## శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 20:నాచారం శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహంకాళీ దేవలయం లో ఉగాది పర్వదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదపండితులు వేదాంతం నరసింహ మూర్తి నేతృత్వంలో అర్చకులు పత్యేక పూజలు చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా దేవాలయ మంటపంలో పరాభవ నామసవత్సరం పంచాంగ పూజ నిర్వహించి భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. నూతన పంచాంగాలను ఆవిష్కరించిన అనంతరం ప్రధాన అర్చకుడు పంచాంగం చదివి వినిపించి భక్తులకు నూతన పంచాంగాలను అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ మెతుకు శ్రీనివాస్ రెడ్డి, శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం అధ్యక్షుడు శ్రీరామ్ సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు సింగిరికొండ నరసింహ, జనరల్ సెక్రటరీగా బొగ్గారపు రమేష్, కోశాధికారి ఏగిన భాస్కర్, జాయింట్ సెక్రటరీ మహేశ్వర మూర్తి, అడిషనల్ జాయింట్ సెక్రటరీ ఎలిషాల లింగం, ఉపాధ్యక్షులు గౌరిశెట్టి నరేందర్, పుల్లూరి లక్ష్మణ్, సలహాదారులు, సంఘం కార్యవర్గ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు కృష్ణా యాదవ్, సునీల్ రెడ్డి, బాలరాజ్ పాల్గొన్నారు

## ఆ గ్రామంలో డీజే, ప్రీ వెడ్డింగ్ షూట్ నిషేధం

అసిఫాబాద్ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఓ గ్రామంలో డీజే, ప్రీ వెడ్డింగ్ షూట్ నిషేధించారు. పెళ్లిళ్లు, పేరంటాలకు డీజేలు నిషేధమని, హల్దీ వేడుక, ప్రీ వెడ్డింగ్ షూట్ వేడుకలను నిషేధిస్తున్నట్లు రెబ్బన మండలం ఖైరిగూడ గ్రామస్తులు ప్రతిజ్ఞ చేసారు. శ్రీరామనవమి అనంతరం గ్రామంలో మద్యపానం, గుడుంబా నిషేధానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసారు. నిబంధనలు అతిక్రమించిన వారికి రూ.50,000 జరిమానా విధించబడుతుందని గ్రామస్తులు తీర్మానించారు.

## ఒంటరి పోరుకే విజయ్ సిద్ధం

చెన్నై, మార్చి20 (న్యూస్ పల్స్) తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం ఒంటరిగా పోటీచేయాలని నిర్ణయం తీసుకుంది. మొత్తం 234 అసెంబ్లీ స్థానాల్లో ఒంటరిగా పోటీ చేయనున్నట్లు టీవీకే పార్టీ ఎన్నికల ప్రచార నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఆదవ్ అర్జున తెలిపారు. టీవీకే పార్టీ అధినేతకు పలు పార్టీల నుంచి పొత్తు కోసం ఆఫర్లు వచ్చినా, దళపతి వాటిని సున్నితంగా తిరస్కరించారని పేర్కొన్నారు. ఢిల్లీ నేతలకు సలాం కొట్టడం ఇష్టం లేక, సొంత అజెండా ఉండటం ముఖ్యమని భావించినట్లు చెప్పుకొచ్చారు.దేశ వ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23న జరగనున్నాయి. ఇదివరకే ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. మే 4న ఓట్లు లెక్కించి, ఫలితాలు ప్రకటించనుంది. సాధారణంగా గత కొన్ని దశాబ్ధాలుగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే, అన్నాడిఎంకె నేతృత్వంలోని కూటములు, నామ్ తమిళర్ పార్టీ ఒంటరిగా పోటీ చేసేవి. అయితే ఈసారి నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ౹ఎఖ పార్టీ రేసులోకి రావడం రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేసింది. అందులోనూ ఏ పార్టీతో పొత్తు లేకుండా టీవీకే సొంతంగా పోటీ చేయనుండటం తమిళ ప్రజలతో పాటు దక్షిణాదిని ఆకర్షిస్తోంది. ప్రజల కోసం పనిచేస్తానని, ఇతర పార్టీలతో కలిసి అధికారాన్ని పంచుకునేది లేదని విజయ్ భావిస్తున్నారు. టీవీకే అధ్యక్షుడు విజయ్ తమిళ సినిమా పరిశ్రమలో స్టార్ హీరో. 33 ఏళ్లుగా హీరోగా నటిస్తున్న విజయ్ రాజకీయాల్లోకి వచ్చేందుకు సినిమాలకు గుడ్ బై చెప్పేశారు. ఆయన చివరి సినిమా జననాయగన్ విడుదులకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. పిల్లల నుంచి వద్దుల వరకు అన్ని వయసు వారిలో అభిమానులు ఉన్నారు. గతంలో పలువురు ప్రముఖులు సినిమా నుంచి రాజకీయాలకు వచ్చి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు విజయ్ సినీ రంగాన్ని వదిలి రాజకీయాల్లోకి వస్తున్నారు. యువత నుంచి 35 ఏళ్లలోపు యువ ఓటర్ల మద్దతు విజయ్‌కు ఉందని టీవీకే పార్టీ నేతలు చెబుతున్నారు. విజయ్ అధికార పార్టీ డిఎంకెను రాజకీయ శత్రువుగా, భాజపాను సిద్ధాంతపరంగా శత్రువుగా భావించి విమర్శలు గుప్పించారు. అన్ని వేదికలపై డిఎంకెను తీవ్రంగా విమర్శించారు. ఈ ఎన్నికల్లో అన్నాడిఎంకె నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్( లో బీజేపీ భాగస్వామిగా ఉన్నందున, విజయ్‌ను తమ వైపు లాగితే, డిఎంకెను దెబ్బకొట్టొచ్చని భావించారని ప్రచారం జరిగింది. ఎన్డీయేలో చేరాలని విజయ్ తో బీజేపీ నేతలు చర్చించారని టీవీకే నేత ఆదవ్ అర్జున పేర్కొన్నారు. ఓ పెద్ద పదవి సైతం ఆఫర్ చేసినా విజయ్ రిజెక్ట్ చేశారన సంచలన విషయాలు వెల్లడించారు. కానీ విజయ్‌తో ఎలాంటి చర్చలు జరపలేదని బీజేపీ సహా ఎన్డీయే నేతలు స్పందిస్తున్నారు.చెన్నై కొలత్తూర్‌లో జరిగిన టీవీకే కార్యక్రమంలో ఆదవ్ అర్జున మాట్లాడుతూ.. ' తమిళ ప్రజలకు ఈ రోజు ఒక విషయం చెప్పాలి. ముస్లిం సోదరులు, క్రైస్తవ సోదరులు ఉపవాసం చేస్తున్న ఈ సమయంలో తమిళ ప్రజలకు ఈ విషయం స్పష్టం చేస్తున్నాం. తమిళనాడులోని 234 స్థానాల్లో ఒంటరిగానే పోటీ చేస్తున్నాం. ముస్లిం, క్రైస్తవులకు అండగా ఉంటాం. అన్ని వర్గాల వారి ఆకాంక్షలు నెరవేర్చుతాం. విజయ్‌ని తమ కూటమిలో చేర్చుకోవాలని పలు పార్టీలు ప్రయత్నించాయని, పదవులు ఆఫర్ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. జననాయగన్ విడుదలకు అడ్డంకులు రావడానికి కారణం ఇదేనంటూ పిడుగు లాంటి వార్త చెప్పారు.

## భూ వివాదంలో మహిళపై దాడి

చంద్రగిరి (మం) కొటాల గ్రామంలో భూ వివాదం ఘర్షణకు దారి తీసింది. విశ్వేశ్వరి అనే మహిళపై నాగరాజ నాయుడు దాడి చేసాడు. సర్వే నెంబర్ 445/1లోని 38 సెంట్ల స్థలంపై గొడవ చెలరేగింది. కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్నా బేఖాతరు చేస్తూ నాగరాజ నాయుడు దౌర్జన్యం చేస్తున్నాడని బాధితురాలు ఆరోపించింది. పోలీసుల సమక్షంలోనే బాధితురాలిని నాగరాజు నాయుడు విచక్షణా రహితంగా చితక్కొట్టాడు. తన భూమిని కబ్జా చేస్తున్నాడని బాధితురాలు విశ్వేశ్వరి ఆవేదన వ్యక్తం చేసింది. పలుమార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించింది.

## వెయ్యికాయలకు రూ. 13వేలు నుంచి రూ.14 వేలే

కాకినాడ మార్చి 20 కేరళను తలపించే కొబ్బరి అందాలు కోనసీమకు సొంతం.. ఉద్యాన పంటల్లో రైతులకు కొబ్బరి ఆదాయమే అధికం.. అయితే ఇప్పుడు మిడిల్ ఈస్ట్‌లో జరుగుతోన్న యుద్ధం కోనసీమ కొబ్బరికి కాస్త గడ్డుకాలంగా మారింది.. ప్రతీ రోజూ టన్నుల కొద్దీ కొబ్బరి స్వదేశీ మార్కెట్ కే కాక ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే కోనసీమ కొబ్బరి అమాంతంగా నిలిచిపోయాయి.. యుద్ధం ప్రభావంతో చెన్నై పోర్టుల్లో కొబ్బరి కంటైనర్లు ఎక్కడిక్కడే నిలిచిపోవడంతో ఉత్పత్తి పెరిగి ఎగుమతులు లేక ధరలు పతనం అయ్యాయం టున్నారు కొబ్బరి రైతులు.. రంజాన్ తో గల్ఫ్ దేశాలకు ఎగుమతులు చేసి లాభాలు సంపాదిద్దామనుకున్న తరుణంలో యుద్ధమేఘాలు కొబ్బరి రైతులపై నీళ్లు చల్లాయంటున్నారు.గతంతో పోలిస్తే గల్ఫ్ దేశాలకు దక్షిణాది రాష్ట్రాల నుంచి కొబ్బరి ఎగుమతులు గణనీయంగా పెరిగాయని కొబ్బరి వ్యాపారులు చెబుతున్నారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కొబ్బరి ఎగుమతులు పెద్ద ఎత్తున జరుగుతోండగా కోనసీమ ప్రాంతం నుంచి కూడా తగ్గట్టుగానే ఎగుమతులుంటున్నాయంటున్నారు.. ప్రస్తుతం రంజాన్ మాసం కావడంతో గల్ఫ్ దేశాల్లో కొబ్బరికి బాగా డిమాండ్ ఏర్పడింది. గల్ఫ్ దేశాల్లో రంజాన్ సందర్భంగా సాంప్రదాయ వంటకాల్లో కొబ్బరిని ఎక్కవుగా వాడుతుంటారని, దీంతోపాటు ఆదేశ సౌందర్య, ఇతరాత్ర తయారీ సామాగ్రిలో కొబ్బరి వినియోగం బాగా పెరిగిందంటున్నారు. ఈ నేపథ్యంలోనే సౌదీ అరేబియా, కువైట్, ఒమన్, దుబాయ్, ఇరాన్, ఖతార్ దేశాలకు కొబ్బరి ఎగుమతులు జరుగుతుండగా రంజాన్ నేపథ్యంలోనే ఆ దేశాలకు కొబ్బరి ఎగుమతులు చేసేందుకు అంతా సిద్ధం చేశారు. అయితే ఎగుమతి అయిన సరుకు పోర్టుల్లోని కంటెయినర్లలోనే చిక్కుకుపోయిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు..ప్రస్తుతం వెయ్యికాయలకు రూ. 13వేలు నుంచి రూ.14 వేలు ఉంది.. గతేడాది సెప్టెంబర్ నుంచి నవంబర్, డిసెంబర్ నెలల్లో రికార్డు స్థాయిలో రైతులు లాభాలు పొందారు.. వెయ్యికాయకు రూ. 27 వేలు వరకు ధర పలికింది.. కురిడీ కాయ గతంలో రూ. 30 వేలు నుంచి రూ. 35 వేలు వరకు వెళ్లింది..కానీ ఇప్పుడు రూ. 26 వేలు నుంచి రూ. 29 వేలు వరకు నడుస్తోంది.. రంజాన్ మాసంలో విదేశాలకు ఎగుమతులయ్యే సరుకుకు ఆశాజనకంగా లాభాలు ఆర్జించవచ్చని చూసిన రైతులకు, వ్యాపారులకు ఇరాన్ ఇజ్రాయేల్, అమెరికా యుద్ధం బాగా దెబ్బకొంటిందంటున్నారు. ఇక శ్రీరామనవమికి దేశవ్యాప్తంగా కొబ్బరికి డిమాండ్ ఉంటుందనుకున్న రైతులకు ఇది కూడా ఊరట నివ్వని పరిస్థితి కనిపిస్తోంది.. నవమి తొమ్మిది రోజుల పాటు కొబ్బరికి డిమాండ్ ఉండగా అయితే ఉత్పత్తి బాగా పెరిగిపోవడంతో డిమాండ్ తగ్గింది..ప్రస్తుతం మిడిల్ ఈస్ట్ దేశాలైన గల్ఫ్ ఏడు దేశాల్లో యుద్ధ వాతావరణంతో నిండిపోయింది.. ఇరాన్‌పై ఇజ్రాయేల్, అమెరికా సేనలు విరుచకుపడుతున్నాయి.. మరో పక్క దుబాయ్, కువైట్, సౌదీ అరేబియా, ఒమాన్, బెహ్రాయిన్ దేశాలపై ఇరాన్ డ్రోన్లతో దాడులు చేస్తుంది.. ఈ పరిస్థితుల నేపథ్యంలో ముంబయి, చెన్నై, తూత్తుకూడి పోర్టుల్లోనే కొబ్బరి కాయలతో కంటెయినర్లు నిలిచిపోయాయని అంబాజీపేట కొబ్బరి మార్కెట్‌కు సంబందించిన కొబ్బరి రైతులు చెబుతున్నారు. యుద్ధం ఎప్పుడు ముగు స్తుందో.. ఆయా దేశాలకు ఎగుమతులు ఎప్పుడు ప్రారంభమవు తాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందంటున్నారు. ఈ నేప థ్యంలో ఆయా ఓడరేవుల్లో ఉన్న సరకును స్థానికంగా తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, ధరల పతనంతో తీవ్రంగా నష్టపోతున్నామంటున్నారు.. ఇదిలా ఉంటే యుద్ధ ప్రభావాన్ని చూపుతున్న వ్యాపారులు మరింత తక్కువ ధరలకే కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు..

## ఏప్రిల్ 2తో ముగియనున్న సర్పంచ్ ల పదవీల కాలం

విజయవాడ, మార్చి 20 రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియనున్నది. ఈ నేపథ్యంలో గ్రామ పాలనపై ఆసక్తికర పరిస్థితులు నెలకొంటున్నాయి. గ్రామ పంచాయతీల నిర్వహణ ఎలా ఉండబోతుందన్న దానిపై స్పష్టత కోసం ప్రజలు, స్థానిక నాయకులు ఎదురు చూస్తున్నారు. 2019లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. అభివృద్ధి కార్యక్రమాల అమలు, మౌలిక వసతుల కల్పన, కేంద్ర?రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం వంటి బాధ్యతలను ఈ ఐదేళ్లలో నిర్వర్తించారు. రహదారులు, తాగునీటి పథకాలు, పారిశుధ్య కార్యక్రమాలు, వీధి దీపాల ఏర్పాటు, చెత్త నిర్వహణ వంటి అంశాల్లో కొంతమేర అభివృద్ధి కనిపించినప్పటికీ, నిధుల కొరత, అధికార పరిమితులు, వివిధ శాఖల మధ్య సమన్వయం లోపం వంటి సమస్యలు కూడా ఎదురయ్యాయని పలువురు సర్పంచ్‌లు చెబుతున్నారు.పదవీకాలం ముగిసే సమయానికి గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ప్రారంభమైన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అధికారులు భావిస్తున్నారు. కొత్త ఎన్నికలు జరిగే వరకు పెద్దస్థాయి అభివృద్ధి పనులు ప్రారంభం కాకపోవచ్చని తెలుస్తోంది.సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన తర్వాత పంచాయతీల పరిపాలన కొనసాగించడానికి ప్రభుత్వం తాత్కాలిక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. సాధారణంగా ఇటువంటి పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు లేదా మండల స్థాయి అధికారులకు ప్రత్యేక అధికారాలు ఇచ్చి పరిపాలన కొనసాగించే విధానం అమలులో ఉంటుంది. ఈసారి కూడా అలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి.సర్పంచ్‌ల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కుతోంది. కొత్త ఎన్నికలపై స్థానికంగా చర్చలు మొదలయ్యాయి. పలు గ్రామాల్లో ఇప్పటికే కొత్త అభ్యర్థుల పేర్లు వినిపిస్తున్నాయి. యువత, మహిళలు కూడా ఈసారి పోటీకి ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. గ్రామాల్లో స్థానిక రాజకీయ సమీకరణాలు, సామాజిక వర్గాల ప్రాధాన్యత, పార్టీ అనుబంధాలు వంటి అంశాలు కూడా రాబోయే ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం ఉంది.తమ పదవీకాలంలో గ్రామాభివృద్ధికి కృషి చేశామని చాలా మంది సర్పంచ్‌లు చెబుతున్నారు. అయితే నిధుల కొరత వల్ల అనుకున్నంత అభివృద్ధి చేయలేకపోయామని కొందరు పేర్కొంటున్నారు. కేంద్రం నుంచి వచ్చే పంచాయతీ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు సమయానికి అందకపోవడం కూడా సమస్యగా మారిందని అంటున్నారు. కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు తమ వ్యక్తిగత నిధులతో కూడా అభివృద్ధి పనులు చేపట్టాల్సి వచ్చిందని చెబుతున్నారు.సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో కొత్త రాజకీయ సమీకరణాలు ఏర్పడే అవకాశముంది. పలు గ్రామాల్లో యువ నాయకులు, సామాజిక కార్యకర్తలు స్థానిక పాలనలోకి రావాలని ఆసక్తి చూపుతున్నారు. అదే సమయంలో ఇప్పటికే ఉన్న నాయకులు మళ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు గ్రామాభివృద్ధికి కొత్త దిశ చూపాలని ప్రజలు ఆశిస్తున్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం, పారదర్శక పాలన అందించడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం వంటి అంశాల్లో కొత్త నాయకత్వం కీలక పాత్ర పోషించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఏప్రిల్ 2తో సర్పంచ్‌ల పదవీకాలం ముగియనుండగా, గ్రామ పంచాయతీ పరిపాలనపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కీలకంగా మారింది. కొత్త ఎన్నికల షెడ్యూల్‌పై స్పష్టత వచ్చిన తర్వాత గ్రామాల్లో రాజకీయ చైతన్యం మరింత పెరిగే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమైన పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఈ మార్పులు రాబోయే రోజుల్లో గ్రామ రాజకీయాలపై ప్రభావం చూపనున్నాయి.

## అస్సాం కాంగ్రెస్ లో ఏం జరుగుతోంది

గౌహతి, మార్చి20 (న్యూస్ పల్స్) అస్సాం రాజకీయాల్లో రోజు రోజుకు సంచలన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఏప్రిల్ 9, 2026న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు కేవలం మూడు వారాల ముందు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, నాగావ్ లోక్ సభ ఎంపీ ప్రద్యుత్ బోర్డోలోయ్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ప్రద్యుత్ బోర్డోలోయ్ రాజీనామాకు ప్రధాన కారణం లాహోరిగెట్ నియోజకవర్గ అభ్యర్థి ఎంపిక. వివాదాస్పద నేపథ్యం ఉన్న ఎమ్మెల్యే ఆసిఫ్ మహమ్మద్ నాజర్ కు మళ్ళీ టికెట్ ఇవ్వడాన్ని బోర్డోలోయ్ తీవ్రంగా వ్యతిరేకించారు. తనపై గతంలో జరిగిన దాడి వెనుక నాజర్ అనుచరుల హస్తం ఉందని, అటువంటి వారికి పార్టీ పెద్దపీట వేయడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ హైకమాండ్‌కు అల్టిమేటం ఇచ్చినప్పటికీ, నాయకత్వం స్పందించకపోవడంతో ఆయన బయటకు వచ్చారు.అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్ తీరుపై బోర్డోలోయ్ బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. నేర చరిత్ర ఉన్నవారికి గొగోయ్ మద్దతు ఇస్తున్నారని, పార్టీలో సీనియర్లకు గౌరవం దక్కడం లేదని ఆయన ఆరోపించారు. కేవలం గొగోయ్ మాత్రమే కాకుండా, ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ సభ్యుడు ఇమ్రాన్ మసూద్ తన ఫిర్యాదులను తప్పుడు సమాచారంగా కొట్టిపారేయడం తనను అవమానించినట్లేనని ఆయన తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

బోర్డోలోయ్ నిష్క్రమణ కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బ. రాష్ట్రంలో పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉన్న కీలక నేత ఎన్నికల ముందే ప్రత్యర్థి పార్టీలో చేరడం వల్ల ఓటర్లలో తప్పుడు సంకేతాలు వెళ్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అంతకుముందే మాజీ పీసీసీ అధ్యక్షుడు భూపేన్ కుమార్ బోరా కూడా పార్టీ వీడటం చూస్తుంటే, కాంగ్రెస్‌లో సంస్థాగత వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సమక్షంలో బోర్డోలోయ్ బీజేపీ తీర్థం పుచ్చుకోవడంతో, అధికార పార్టీ తన బలాన్ని మరింత పెంచుకుంది. ముఖ్యంగా అప్పర్ అస్సాం, నాగావ్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పట్టు కోల్పోయే అవకాశం ఉంది. మరోవైపు, కాంగ్రెస్ మాత్రం బోర్డోలోయ్ వెళ్ళిపోవడం వల్ల నష్టమేమీ లేదని, ఆయనపై బీజేపీ ఒత్తిడి ఉండి ఉండవచ్చని పైకి చెబుతున్నా, లోలోపల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపై మిగిలిన నాయకుల్లో కూడా ఆందోళన మొదలైంది

## ఎల్లంపల్లిలో ఏనుగుల హల్ చల్

తిరుపతి చంద్రగిరి మండలం ఎల్లంపల్లెలో ఏనుగుల మంద కలకలం రేపుతోంది. గత వారం రోజులుగా గ్రామంలోనే గజరాజులు తిష్ట వేసాయి. రాత్రి వేళల్లో పంట పొలాలపై విరుచుకుపడుతున్నారు. ఏనుగుల దాడిలో పంటలు దెబ్బతిన్నాయి. ఏనుగుల నుంచి తప్పించుకునే క్రమంలో పశువుల కాపరి ముత్తు రామయ్యకు గాయాలు అయ్యాయి. గజరాజుల సంచారంతో ఎల్లంపల్లె గ్రామస్తులు భయాందోళనలో వున్నారు. ఏనుగులను అడవిలోకి మళ్లించేందుకు ఫారెస్ట్ అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారుల హెచ్చరించారు.

# కాంగ్రెస్ కు డూ ఆర్ డై

తిరువనంతపురం, మార్చి 20 కేరళ రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ ఒక అసాధారణ గండం ఎదుర్కొంటోంది. దశాబ్దాలుగా ప్రతి ఐదేళ్లకు ఒకసారి అధికారం మార్పిడి జరిగే సంప్రదాయానికి గత ఎన్నికల్లో తెరపడింది. ఎల్‌డీఎఫ్ వరుసగా రెండోసారి పీఠాన్ని దక్కించుకోవడంతో, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఉనికికే ప్రమాదం ఏర్పడింది. రాబోయే ఎన్నికలు కేరళ కాంగ్రెస్‌కు కేవలం అధికారం కోసం మాత్రమే కాదు, ఆ పార్టీ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి జరుగుతున్న జీవన్మరణ పోరాటం.కేరళలో గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌ను కోలుకోలేని దెబ్బ తీశాయి. సాధారణంగా అధికారం మారుతుందన్న ధీమాతో ఉన్న కాంగ్రెస్, క్షేత్రస్థాయిలో లెఫ్ట్ కూటమి వ్యూహాలను అంచనా వేయడంలో విఫలమైంది. పినరయి విజయన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా విపత్తుల సమయంలో వారు చూపిన చొరవ ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. కాంగ్రెస్ నేతల మధ్య అంతర్గత విభేదాలు, బలమైన నాయకత్వం లేకపోవడం ఆ పార్టీని ప్రతిపక్షానికే పరిమితం చేశాయి.రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నుంచి రెండు సార్లు ఎంపీగా గెలిచారు. ఇప్పుడు ప్రియాంకా గాంధీ ఎంపీగా ఉన్నారు. ఆమె కేరళ రాజకీయాల్లో చురుగ్గా జోక్యం చేసుకోవడం వల్ల ఈ ఎన్నికల ఫలితాలు నేరుగా గాంధీ కుటుంబంపై ప్రభావం చూపుతాయి. దక్షిణాదిలో కర్ణాటక, తెలంగాణ తర్వాత కాంగ్రెస్‌కు బలమైన పట్టున్న రాష్ట్రం కేరళ. ఇక్కడ కూడా వరుసగా మూడో సారి ఓడిపోతే, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వ సామర్థ్యంపై , గాంధీ వారసుల విన్నింగ్ కెపాసిటీ పై పెద్ద ఎత్తున ప్రశ్నలు తలెత్తుతాయి.కేరళలో ఇప్పటివరకు ప్రధాన పోటీ కాంగ్రెస్, లెఫ్ట్ కూటముల మధ్యే ఉన్నప్పటికీ, ఈసారి సీన్ మారుతోంది. కాంగ్రెస్ బలహీనపడితే ఆ ఖాళీని భర్తీ చేసేందుకు బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. ఇప్పటికే క్రైస్తవ సామాజిక వర్గాలను ఆకర్షించడానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌లో చీలిక వస్తే, అది బీజేపీకి వరంగా మారుతుంది. త్రిముఖ పోటీ ఏర్పడితే అది కాంగ్రెస్‌కు మరింత నష్టదాయకంఒకవేళ ఈసారి కూడా కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకోలేకపోతే, కేరళలో ఆ పార్టీ బెంగాల్ లేదా త్రిపుర తరహాలో కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. కార్యకర్తల్లో నైతిక స్థైర్యం దెబ్బతినకుండా ఉండాలంటే విజయం తప్పనిసరి. అందుకే ఈసారి అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకు హైకమాండ్ ప్రత్యేక దృష్టి సారించింది. లెఫ్ట్ కూటమిని ఎదుర్కోవడానికి మతపరమైన సమీకరణాలను, యువ ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంపైనే కాంగ్రెస్ భవిష్యత్తు ఆధారపడి ఉంది. కేరళ ఎన్నికలు దేశ రాజకీయాల్లోనే అత్యంత కీలకంగా మారాయి. పినరయి విజయన్ హ్యాట్రిక్ కొడతారా? లేక కాంగ్రెస్ తన పాత వైభవాన్ని చాటుకుంటుందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరం. కాంగ్రెస్‌కు ఇది ఇప్పుడు కాకపోతే ఇంకెప్పటికీ కాదు అనే పరిస్థితి. ఈ పోరులో గెలిస్తేనే రాహుల్ గాంధీ నాయకత్వానికి దేశవ్యాప్తంగా గుర్తింపు వస్తుంది, లేదంటే కేరళ గడ్డపై కాంగ్రెస్ జెండా మరింత పలచబడటం ఖాయం.

# మలుపులు తిరుగుతున్న ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసు

హైదరాబాద్, మార్చి 20 తెలంగాణలో పెను సంచలనం సృష్టించిన మొయినాబాద్ ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసు ప్రస్తుతం ఒక కీలక మలుపు తిరిగింది. ఈ కేసు లోతుపాతులను వెలికి తీసేందుకు, అంతర్జాతీయ డ్రగ్ మాఫియాతో ఉన్న సంబంధాలను నిగ్గుతేల్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో మార్చి 14 శనివారం రాత్రి పెద్ద ఎత్తున డ్రగ్ పార్టీ జరుగుతోందని పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీనిపై స్పందించిన ఈగల్ టీం, స్థానిక పోలీసులు అర్ధరాత్రి సమయంలో మెరుపు దాడులు నిర్వహించారు.ఈ దాడుల సమయంలో అక్కడ పది మందికి పైగా వ్యక్తులు ఉన్నారు. పోలీసులను చూడగానే అక్కడ ఉద్రిక్తత నెలకొంది. రోహిత్ రెడ్డి అనుచరులు, ఢిల్లీకి చెందిన రియల్టర్ నమిత్ శర్మ పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేశారని, రోహిత్ రెడ్డి ప్రోద్బలంతోనే నమిత్ శర్మ గాలిలోకి కాల్పులు జరిపారని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.ఈ కేసులో పోలీసులు మొత్తం 11 మందిపై ఔఆఖూ చట్టం, ఆర్మ్స్ యాక్ట్, ఃబొూ కింద కేసులు నమోదు చేశారు. పైలట్ రోహిత్ రెడ్డిని ఎ1గా చేర్చారు. ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, నమిత్ శర్మలపై కూడా కఠిన చర్యలు తీసుకున్నారు. సంఘటనా స్థలంలో ఉన్న వారందరికీ డ్రగ్ పరీక్షలు నిర్వహించగా, రోహిత్ రెడ్డితో పాటు మరికొందరికి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు చెప్పారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ కూడా ఈ పార్టీలో పాల్గొనడం రాజకీయంగా పెద్ద దుమారం రేపింది. రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మలకు కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.కేసు తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం 9 మంది సభ్యులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేసింది. చెవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ నేతృత్వంలో పనిచేసే ఈ బృందం ఫ్యూచర్ సిటీ కమిషనర్ జి. సుధీర్ బాబు పర్యవేక్షణలో ఉంటుంది. ఈ పార్టీకి డ్రగ్స్ ఎక్కడి నుండి వచ్చాయి? దుబాయ్ వంటి అంతర్జాతీయ నగరాలతో వీరికి ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అన్న కోణంలో దర్యాప్తు జరుగుతోంది. పార్టీకి హాజరైన ఇతర రాజకీయ నేతలు, వ్యాపారవేత్తల జాబితాను సిట్ సిద్ధం చేస్తోంది. లైసెన్స్ ఉన్న తుపాకీతో పోలీసులపైకి కాల్పులు జరపడం వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యాన్ని విచారించనున్నారు. మూడు నెలల లోపు పూర్తి నివేదికను సమర్పించాలని ప్రభుత్వం సిట్‌ను ఆదేశించింది.ఈ కేసు కేవలం ఒక క్రైమ్ కేసుగా కాకుండా రాజకీయంగా పెను మార్పులకు కారణమవుతోంది. బీఆర్ఎస్ నేత రోహిత్ రెడ్డి అరెస్ట్ కావడంతో పార్టీ ఇరకాటంలో పడింది. మరోవైపు టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పేరు రావడం కూటమి ప్రభుత్వానికి కూడా సవాలుగా మారింది. రెండు పార్టీలు ఇప్పటికే తమ నేతలకు నోటీసులు జారీ చేశాయి. రాష్ట్రంలో డ్రగ్స్ వాడకంపై కఠినంగా ఉంటామని చెప్తున్న ప్రభుత్వానికి, ఈ కేసులో ప్రముఖులు పట్టుబడటం ఒక పరీక్షగా మారింది. సిట్ విచారణ పారదర్శకంగా జరిగితే మరిన్ని పెద్ద పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉంది.మొయినాబాద్ ఫామ్‌హౌస్ కేసు తెలంగాణ సమాజంలో డ్రగ్స్ సంస్కృతి ఎంతలా పాతుకుపోయిందో తెలియజేస్తోంది. చట్టసభలకు ప్రాతినిధ్యం వహించిన వారే ఇలాంటి చర్యలకు పాల్పడటం విచారకరం. సిట్ విచారణ ద్వారా డ్రగ్స్ సప్లై చైన్ తెంచగలిగితేనే, ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణపై చేస్తున్న పోరాటానికి అర్థం ఉంటుంది. రాబోయే మూడు నెలలు ఈ కేసులో అత్యంత కీలకం కానున్నాయి.

# ఇరాన్ తో ఉత్తరకొరియా....

టెహ్రాన్. మార్చి20 (న్యూస్ పల్స్) ఇరాన్, అమెరికా?ఇజ్రాయెల్ యుద్ధం మొదలై 18 రోజులైంది. ఇంతకాలం కొనసాగుతుందని ఎవరూ ఊహించలేదు. ఇంతలా ప్రతిఘటిస్తామని ఇరాన్, ఇంతకాలం యుద్ధం చేయాల్సి వస్తుందని అమెరికా కూడా అంచనా వేయలేదు. కానీ ఇరాన్ అమెరికాను భయపెడుతోంది. వ్యూహాత్మకంగా అమెరికాను దెబ్బతీస్తోంది. అమెరికాపై ఒత్తిడి తెస్తోంది. ఈ తరుణంలో హార్మూజ్ జలసంధి వద్ద నౌకలు నిలిచిపోయాయి. ఇలాంటి తరుణంలో యురోపియన్ యూనియన్ దేశాలకు చమురు సమస్య తలెత్తే ప్రమాదం ఉంది. ఈ క్రమంలో అమెరికా యుద్ధంతో తమతో కలిసి రావాలని నాటో దేశాలను కోరింది. అయినా ఎవరూ ముందుకు రావడం లేదు.ఈ వార్‌లోకి ఉత్తర కొరియా ఎంటర్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే యుద్ధం లక్ష్యం ఏమిటో ఎన్నాళ్లు కొనసాగుతుందో అమెరికా అంచనా వేయలేకపోతోంది. ఈ తరుణంలో ఉత్తర కొరియా రంగంలోకి దిగితే అమెరికాకు ఇబ్బందులు తప్పవు. ఎందుకంటే ఉత్తర కొరియా అణ్వాయుధ దేశం. దక్షిణ కొరియా అమెరికా మిత్ర దేశం దీనికి ఉత్తర కొరియాతో ఇబ్బందులు ఉన్నా అమెరికా ఆ దేశంపై దాడి చేయకపోవడానికి కారణం అణ్వాయుధమేయుద్ధం జరుగుతున్న వేళ ఇరాన్ 'డ్యాన్సింగ్ మిస్సైల్' ప్రయోగం (10 వేల కి.మీ. రేంజ్, అర్బిటల్ ట్రాజెక్టరీ)తో కొత్త ఆయుధాలు ప్రదర్శించి అమెరికా ఆధిక్యతను సవాల్ చేస్తోంది. ట్రంప్ అనుకోని ఈ దీర్ఘయుద్ధం ఖర్గ్ ఐలాండ్ దాడులు (అమెరికా చమురు మౌలిక సదుపాయాలపై)తో మరింత తీవ్రమైంది.మరోవైపు ఇరాన్ సౌదీ అరేబియాలోని అమెరికా ఎయిర్ బేస్‌లో 5 ట్యాంకర్ షిప్‌లు ధ్వంసం చేసి యుద్ధ విమానాల ఇంధన సరఫరా (గాల్లో నింపుదల) ఆపేశారు. ఈ ఆకస్మిక దాడి అమెరికా ఆపరేషన్ 'ఎపిక్ ఫ్యూరీ'ను ఆపేసి, విమానాలు లక్ష్యాలకు చేరుకోలేకపోయాయి. ఐఆర్‌జీసీ 5 వేల బాంబుల దాడులకు ప్రతిఘటనగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, మోజ్తాబా ఖమేనీపై బెదిరింకపత్రాలు జారీ చేసింది.ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వీడియో ఒకటి తాజాగా వైరల్ అవుతోంది. అందుతో నెతన్యాహు కుడి చేరితికి ఆరు వేళ్లు ఉన్నట్లు గుర్తించారు. దానిని వైరల్ చేస్తున్నారు. ఇది పూర్తిగా ఏఐ వీడియో అని పేర్కొంటున్నారు. ఇరాన్ దాడిలో నెతన్యాహు మరణించాడని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. బతికే ఉన్నాడని ఇజ్రాయెల్ తెలిపింది. తాజాగా మరో రెండు వీడియోలను విడుదల చేసింది. మరోవైపు అమెరికా ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మోజ్తాబా ఖమేనీని చంపుతామంటోంది. నెతన్యాహును చంపుతామని ఐఆర్‌జీసీ ప్రకటించింది.ట్రంప్ తాజాగా 'ఇరాన్‌ను చితక్కొట్టాము' అని ప్రకటించి నాటో సహాయం కోరాడు, కానీ ఎవరూ స్పందించలేదు ? కొందరు 'రామని' చెప్పారు. అమెరికా ట్రిలియన్ డాలర్ సైనిక బడ్జెట్‌కు ఉన్నప్పటికీ, 100 డ్రోన్ దాడికి 16 కోట్లక్షాలర్ల ఖర్చు అమెరికాపైఊ ఆర్థిక ఒత్తిడి సష్టిస్తోంది. ఈ ఒంటరితనం అమెరికా వ్యూహాన్ని మార్చేస్తోంది.ఉత్తర కొరియా మద్దతుతో ఇరాన్ ఐఆర్‌జీసీ యుద్ధం దీర్ఘకాలం సాగేలా చూస్తున్నాయి. రష్యా, చైనా సహకారం (డ్రోన్‌లు, ఇంటెల్) పెరిగితే మహాయుద్ధంగా మారవచ్చు. రెండు?మూడు రోజుల్లో నాటో స్పందనలు కీలకం ? ట్రంప్ ?ఖ?టర్న్ (యుద్ధ ముగింపు సూచనలు) శాంతి చర్చలకు దారి తీయవచ్చు.

# టీ కాంగ్రెస్‌లో బీసీ వర్సెస్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 20, తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి మాస్ లీడర్ అని ఆయనకు పీసీసీ ఇస్తే వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు సాధిస్తామంటూ మాస్ ఎలివేషన్స్ ఇచ్చారు. ఓ వైపు అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న వేళ ప్రతిపక్షాల విమర్శలకు చెక్ పెట్టాల్సిన అధికార పార్టీలో, ఉన్నట్టుండి పీసీసీ మార్పు అంశం చర్చకు రావడం ఆసక్తిగా మారింది. దాంతో ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ పరిస్థితి ఏంటి? అంటూ బీసీ నేతలు కోమటిరెడ్డి వ్యాఖ్యలపై మండిపడుతున్నారు.మంత్రి కోమటిరెడ్డి కామెంట్స్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో రెడ్డి వర్సెస్ బీసీ అనే వివాదానికి తెరలేపినట్లైంది. ప్రస్తుతం బీసీ వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీగా కొనసాగుతున్న తరుణంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన జగ్గారెడ్డిని పీసీసీ చేయాలని అలా చేస్తే వంద సీట్లు సాధిస్తామని చిట్ చాట్ లో చెప్పడాన్ని బీసీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఖనిజావృద్ధి సంస్థ చైర్మన్, కాంగ్రెస్ నేత ఈరవత్రి అనిల్ స్పందిస్తూ సొంత పార్టీపై కోమటిరెడ్డి వ్యాఖ్యలు దురదృష్టకరం అన్నారు. మంత్రి వ్యాఖ్యలు బీసీ నాయకత్వాన్ని కించపర్చడమేనని బీసీల పట్ల ఎందుకంత వివక్ష అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ నిన్ను మంత్రిని చేస్తే కీలకమైన హోదాలో ఉండి ఇలాంటి పిచ్చి పిచ్చి స్టేట్‌మెంట్లు ఇస్తూ పార్టీ పరువు తీస్తున్నారని సొంత పార్టీ మద్దతుదారులే సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారు. గతంలో రేవంత్ రెడ్డిపైనే తీవ్ర ఆరోపణలు చేసిన కోమటిరెడ్డి ఇప్పుడు ఆయన కేబినెట్ లోనే ఉంటూ బీసీలను అవమానించేలా మాట్లాడుతున్నారని మండిపడుతున్నారుతాజా పరిణామాల నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజే పార్టీ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. సీఎల్పీ సమావేశంలో దిశానిర్దేశం చేస్తూ అనవసర వివాదాల జోలికి వెళ్లవద్దని, పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు. అయినా మంత్రి కోమటిరెడ్డి మాత్రం జగ్గారెడ్డి విషయంలో చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీలోనే చిచ్చురాజేసినట్లైంది.తన వ్యాఖ్యలు పార్టీలో వివాదానికి దారి తీస్తుండటంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. మహేశ్ కుమార్ గౌడ్‌పై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. మహేశ్ కుమార్ గౌడ్ సారథ్యంలోనే గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించామని చెప్పారు. రంజాన్ వేడుకలకు జగ్గారెడ్డి ఏర్పాట్లు బాగున్నాయి. అందుకే పీసీసీ చీఫ్ అయితే బాగుంటుందని మాత్రమే అన్నారు. ఇప్పుడున్న పీసీసీని తొలగించాలనేది ఉద్దేశం కాదు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.

# డిగ్రీలో మరో 39 కోర్సులు

హైదరాబాద్, మార్చి 20 రాష్ట్రంలో వచ్చే ఏడాది నుంచి కొత్తగా మరో 39 కోర్సులను ప్రవేశపెట్టనున్నారు. డిగ్రీ, పీజీలు చదివే విద్యార్థులకు.. చదువు పూర్తి కాగానే.. ఉద్యోగం చేతికి వచ్చేలా చర్యలు చేపడుతున్నారు. కొత్తగా తీసుకురానున్న జాబ్ ఓరియెంటెడ్ కోర్సులతో హైదరాబాద్‌ను పలు రంగాల్లో మరింత అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించనున్నాయని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. కొత్త విద్యా విధానంతో సుమారు 20 లక్షల ఉద్యోగాలు రానున్నాయని అంచనా వేస్తున్నాయి.ప్రస్తుతం ఏటా లక్షలాది మంది విద్యార్థులు డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి.. ఉద్యోగ వేట కోసం మార్కెట్‌లోకి వస్తున్నారు. అయితే చదివిన చదువుకు తగిన స్కిల్స్ లేకపోవడం వల్ల ఉద్యోగాలు రాక.. ప్రైవేటు కోచింగ్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. కంపెనీలకు కావాల్సిన స్కిల్స్ కొత్తగా కాలేజీల నుంచి బయటికి వచ్చిన విద్యార్థులకు లేకపోవడంతో.. వారిని తీసుకునేందుకు సంస్థలు వెనకడుకు వేస్తున్నాయి. దీంతో అటు విద్యార్థులకు ఉద్యోగాలు లేక.. ఇటు కంపెనీలకు స్కిల్స్ ఉన్న ఉద్యోగులు దొరక్క.. గ్యాప్ ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలోనే ఈ గ్యాప్‌ను భర్తీ చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కీలక చర్యలు చేపట్టనుందఇందులో భాగంగానే వచ్చే విద్యా సంవత్సరం (2026–2027) నుంచి రాష్ట్రంలోని అండర్ గ్రాడ్యుయేట్ (డిగ్రీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ)ల్లో 39 నూతన కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్ఈ) ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి స్పష్టం చేశారు. ఈ కొత్త కోర్సులకు సంబంధించిన సిలబస్‌ను జూన్–జులై నాటికి రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. తాజాగా ఈ కొత్త కోర్సులకు సంబంధించి స్టూడెంట్స్, ప్రొఫెసర్లతో మంగళవారం టీశాట్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. ప్రొఫెసర్లు అడిగిన ప్రశ్నలు, సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వ విజన్ 2047లో భాగంగా.. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని రూపుమాపడమే లక్ష్యంగా ఈ కొత్త కోర్సులను రూపొందించినట్లు ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. పబ్లిక్–ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానం ద్వారా రాష్ట్రంలోకి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయమని వెల్లడించారు. ఒక్క మ్యారిటైమ్ రంగంలోనే రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. కొత్తగా ప్రవేశపెట్టనున్న కోర్సుల ద్వారా తెలంగాణలో సుమారు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు వస్తాయని అంచనా వేశారుఇదే కాకుండా ఏరోస్పేస్, డిఫెన్స్, ఫిన్‌టెక్, క్లైమేట్ సైన్స్, లైఫ్ సైన్సెస్, ఫుడ్ టెక్నాలజీ వంటి రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని టీజీసీహెచ్ఈ ఛైర్మన్ తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని ఫార్మా, ఏరోస్పేస్, లైఫ్ సైన్సెస్ హబ్‌గా డెవలప్ చేయడంలో ఈ కొత్త కోర్సులు కీలక పాత్ర పోషిస్తాయని వెల్లడించారు. ఇండస్ట్రీ–అకాడమీ అనుసంధానం కోసం ప్రాధాన్యతను ఇస్తూ.. పలు కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు తప్పనిసరిగా ప్రాక్టికల్స్, ఇంటర్న్‌షిప్‌లు, ఫీల్డ్ వర్క్, ఇండస్ట్రీ ప్రాజెక్ట్‌లను అమలు చేసి.. వాటికి కూడా క్రెడిట్ సిస్టమ్ ఏర్పాటు చేయనున్నట్లు తేల్చి చెప్పారు.గ్రామీణ విద్యార్థుల కోసం ల్యాండ్ అగ్రికల్చర్, రూరల్ డెవలప్‌మెంట్ వంటి స్పెషల్ కోర్సులను కూడా ప్రవేశపెడుతున్నట్లు స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు ఎదుర్కొంటున్న పర్యావరణ సవాళ్లకు పరిష్కారం కోసం క్లైమేట్ సైన్స్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ కోర్సులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఇక టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భాగంగా ఐఐటీ మద్రాస్ సాయంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ట్యూటర్లను ప్రవేశపెడుతున్నట్లు అధికారులు తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ఈ ఏఐ ట్యూటర్లు విద్యార్థులకు వచ్చే సందేహాలను నివృత్తి చేస్తాయని పేర్కొన్నారు. డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా ఎప్పుడైనా, ఎక్కడైనా విద్యార్థులు చదువుకునే వెసులుబాటు కలుగుతుందని వివరించారు.

# గ్రేటర్ లో కోర్ అర్బన్ యాక్ట్

హైదరాబాద్, మార్చి20 తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మహా నగరాభివృద్ధి కోసం దశాబ్దాల కాలం నాటి పాత చట్టాలను పక్కన పెట్టి, అత్యంత శక్తివంతమైన కోర్ అర్బన్ రీఫార్మ్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ చట్టాన్ని తీసుకువస్తోంది. ప్రస్తుతం అమలులో ఉన్న జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో రాబోయే ఈ కొత్త చట్టం, నగర పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ప్రధానంగా అక్రమ కట్టడాల నియంత్రణ, చెరువుల సంరక్షణ , విపత్తు నిర్వహణను ఒకే గొడుగు కిందికి తీసుకురావడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం.ఈ కొత్త చట్టం ద్వారా హైడ్రా కు తిరుగులేని చట్టబద్ధమైన అధికారాలు లభించనున్నాయి. ఇప్పటివరకు అక్రమ నిర్మాణాల కూల్చివేతకు హైడ్రా అధికారులు ఇతర మునిసిపల్ విభాగాలపై లేదా రెవెన్యూ అధికారుల నోటీసులపై ఆధారపడాల్సి వచ్చేది. కానీ కోర్ చట్టం అమలులోకి వస్తే, హైడ్రా నేరుగా అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసే అధికారంతో పాటు, తక్షణమే కూల్చివేతలు చేపట్టే విచక్షణాధికారాలను కూడా పొందుతుంది. దీనివల్ల కాలయాపన తగ్గి, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుంది.నగర పరిధిలోని ప్రభుత్వ భూములు, ఎఫ్‌టీఎల్ పరిధులు , బఫర్ జోన్ల ఆక్రమణలను అడ్డుకోవడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుంది. నోటీసులు ఇచ్చే ప్రక్రియను డిజిటలైజ్ చేయడం ద్వారా పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా, నిబంధనలు ఉల్లంఘించే భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసేలా కఠిన నిబంధనలను ఇందులో పొందుపరిచారు. ఇది క్షేత్రస్థాయిలో అవినీతిని అరికట్టడానికి దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.కోర్ చట్టం కేవలం అక్రమ కట్టడాల కూల్చివేతకే పరిమితం కాకుండా, భవిష్యత్తులో హైదరాబాద్‌ను ఒక ప్రణాళికాబద్ధమైన ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు పునాదిగా నిలవనుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నాటి పాత చట్టాల వల్ల ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కులను అధిగమిస్తూ, నూతన తెలంగాణ అవసరాలకు అనుగుణంగా ఈ చట్టాన్ని రూపొందిస్తున్నారు. అసెంబ్లీలో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి, అధికారికంగా అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

# వాటర్ ట్యాంక్ ఎక్కిన యువతి కాపాడిన మహిళా ఎస్సై

కామారెడ్డి జిల్లా బూర్గులో ఇంటర్ విద్యార్థిని ఫోన్ ఎక్కువగా చూస్తుందని తల్లిదండ్రులు మందలించారు. దీంతో ఆత్మహత్య చేసుకుంటానని వాటర్ ట్యాంక్ ఎక్కింది. పోలీసులు ఎంత ప్రయత్నించినా ఆమె కిందికి దిగలేదు. సమాచారం అందుకున్న మహిళా సబ్ కలెక్టర్ కిరణ్మయి అక్కడికి చేరుకుని, బాలికతో మాట్లాడుతూ ఆమెతో పాటు ట్యాంక్ పైకి ఎక్కారు. తల్లిదండ్రులు ఏమీ అనకుండా చూసుకుంటానని భరోసా ఇచ్చి, ఆమెను సురక్షితంగా కిందికి తీసుకొచ్చారు.

# వర్క్ ఫ్రమ్ హోమ్ అంటూ సెటైర్లు

హైదరాబాద్, మార్చి 20 సాధారణంగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు 'వర్క్ ఫ్రమ్ హోమ్' ఆప్షన్ ఉంటుందని మనందరికీ తెలుసు. కానీ ఒక రాష్ట్రానికి ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉంటూ సభ గడప తొక్కకుండానే "అటెండెన్స్ అక్కర్లేని అసాధారణ ఉద్యోగి" గా కొత్త రికార్డు సృష్టించారు మన గులాబీ బాస్. 'రాజ్యం పోయినా రాచరికం పోలేదు' అన్న సామెతను నిజం చేస్తూ గజ్వేల్ ఫామ్ హౌస్ నుంచే ప్రజాస్వామ్యాన్ని శాసిస్తున్న తీరుపై ఇప్పుడు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు.సామాన్యుడు ఒక్క రోజు ఆఫీస్ మానేస్తే జీతంలో కోత పడుతుంది. కానీ మన ప్రతిపక్ష నేత గారికి మాత్రం ఇప్పటి వరకు అక్షరాలా రూ. 1.06 కోట్ల జీతభత్యాలు ప్రభుత్వం చెల్లించింది. సభకు వచ్చి ప్రజా సమస్యలపై గళం ఎత్తాల్సిన బాధ్యతను పక్కన పెట్టి, కేవలం అకౌంట్‌లో పడే మెసేజ్‌లకే పరిమితమైన ఈ 'రాజకీయం' చూసి సామాన్యులు నోరెళ్లబెడుతున్నారు. "కోటి రూపాయల జీతం తీసుకుంటూ కోలుకోలేని నిద్రలో ఉండటం" అంటే ఇదేనేమోనని చర్చించుకుంటున్నారు.గవర్నర్ శివప్రతాప్ శుక్లా అసెంబ్లీలో 'తెలంగాణ రైజింగ్ 2047' అంటూ భవిష్యత్ ప్రణాళికలు వివరిస్తుంటే.. ప్రధాన ప్రతిపక్షం మాత్రం "మేము రాము.. మాకు ఆ విజన్ డాక్యుమెంట్లు పట్టవు" అన్నట్లుగా వ్యవహరించింది. దీనిపై రేవంత్ సెటైర్ వేశారు. ఏఐ (ఎఐ) సునామీ రాబోతోందని గవర్నర్ చెబితే, ప్రతిపక్షం మాత్రం ఇంకా పాత రికార్డులే వేస్తోంది. కనీసం విజన్ డాక్యుమెంట్ చదివారా? అంటే.. "మాకు అధికారం పోయిన దుఃఖం చదవడానికే టైమ్ సరిపోవడం లేదు" అన్నట్లుగా ఉందని ఎద్దేవాచేశాడు.నాలుగు కోట్ల మంది ప్రజలు తమ గొంతుక వినిపిస్తారని అసెంబ్లీ వైపు చూస్తుంటే, ప్రతిపక్ష నాయకుడు మాత్రం గవర్నర్‌కు కనీసం శుభాకాంక్షలు చెప్పడానికి కూడా రాలేదు. సభకు రాకుండా జీతం తీసుకోవడం అనేది ఒక "మాయని మచ్చ" అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అంటే విధులకు హాజరు కాకుండా జీతం తీసుకునే ఈ కొత్త ట్రెండ్‌పై ఇప్పుడు స్పెషల్ క్లాస్ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అసెంబ్లీకి రాకుండా జీతం తీసుకోవడం అనేది 'కళ' అయితే.. అందులో కేసీఆర్ గారు 'ఆస్కార్' రేంజ్ పర్ఫార్మెన్స్ ఇస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెవులు కొరుక్కుంటున్నారు. మరి ఈ 'కోటి రూపాయల అటెండెన్స్' వివాదం ఎటు దారితీస్తుందో చూడాలి!

## భూ వివాదంలో మహిళపై దాడి

చంద్రగిరి (మం) కొటాల గ్రామంలో భూ వివాదం ఘర్షణకు దారి తీసింది. విశ్వేశ్వరి అనే మహిళపై నాగరాజ నాయుడు దాడి చేసాడు. సర్వే నెంబర్ 445/1లోని 38 సెంట్ల స్థలంపై గొడవ చెలరేగింది. కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్నా బేఖాతరు చేస్తూ నాగరాజ నాయుడు దౌర్జన్యం చేస్తున్నాడని బాధితురాలు ఆరోపించింది. పోలీసుల సమక్షంలోనే బాధితురాలిని నాగరాజు నాయుడు విచక్షణా రహితంగా చితక్కొట్టాడు. తన భూమిని కబ్జా చేస్తున్నాడని బాధితురాలు విశ్వేశ్వరి ఆవేదన వ్యక్తం చేసింది. పలుమార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించింది.

# వస్త్రనగరి ఉక్కిరిబిక్కిరి..

## సిరిసిల్ల పరిశ్రమపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం

రాజన్న సిరిసిల్ల, : రాష్ట్ర సర్కారు నిర్లక్ష్యంతో ఇప్పటికే ఆగమైన సిరిసిల్ల వస్త్రపరిశ్రమ, పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో మరింత ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. వార్ ఎఫెక్ట్‌తో క్రూడాయిల్ ధరలు పెరగడంతో వస్త్ర పరిశ్రమలో ఉపయోగించే యార్న్, రసాయనాల ధరలు అమాంతం పెరుగడంతో సిరిసిల్లలోని పాలిస్టర్, కాటన్ పరిశ్రమ సందిగ్ధంలో పడింది. ఇప్పటికే ప్రభుత్వ అరకొర ఆర్డర్లతో ముక్కుతూ.. మూలుగుతూ నడుస్తుండగా, తాజా పరిస్థితులతో మరింత ఆందోళనకరంగా మారింది. గుజరాత్ రాష్ట్రం సిల్వాస నుంచి పాలిస్టర్ యార్న్ దిగుమతి, కాటన్ యార్న్ ఆంధ్రా, తమిళనాడు నుంచి రావాల్సి ఉంటుంది. క్రూడాయిల్, ఇంధన ధరలు పెరగడంతో రవాణాపై ప్రభావంపడి యార్న్ రేట్లు పెరిగాయి. 20 రోజులుగా పెట్టుబడితో పాటు గిట్టుబాటు ధర రాని పరిస్థితులు కనబడటంతో యజమానులు, ఆసాములు, కార్మికులు ఆందోళన చెందుతున్నారు.ఇటు ప్రభుత్వ ఆర్డర్లను టెండర్ల ద్వారా గుజరాత్ కంపెనీలకు సర్కార్ కట్టబెట్టడంతో కార్మికులకు చేతినిండా పనిలేకుండాపోయింది. ఇచ్చిన ఆర్డర్లకు ప్రభుత్వం ధరలు తగ్గించడంతో గిట్టుబాట ధర రాక వస్త్రోత్పత్తికి విఘాతం కలుగుతున్నది. కరోనాలాంటి విపత్కర పరిస్థితుల్లో ఆనాటి కేసీఆర్ సర్కార్ వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వ ఆర్డర్లు, బతుకమ్మ చీరలు ఇచ్చి ఆదుకున్నది. ప్రస్తుతం యుద్ధ ప్రభావంతో భారీగా పెరిగిన యార్న్ ధరలతో వస్త్రోత్పత్తి ముందుకు సాగడం గగనంగా మారింది. ప్రభుత్వమే ముందుకు వచ్చి ఈ విపత్కర పరిస్థితుల నుంచి బయటపడేసి ఆదుకోవాలి, లేదంటే వస్త్ర పరిశ్రమలోని 6 వేల మంది కార్మికులు పనిలేకుండా రోడ్డు మీద పడే దుస్థితి వస్తుంది. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఆగమాగం: యార్న్ రేట్లు పెరగడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఆగమైపోయింది. గత నెలలో వచ్చిన యార్న్ ఇప్పటికే వినియోగించుకోవడంతో తదుపరి యార్న్ కోసం ఆందోళన చెందుతున్నారు. పాలిస్టర్ యార్న్ కిలోకు రూ.107 ఉండగా అదనంగా మరో రూ.33 పెరిగి, రూ.140కి చేరింది. కాటన్ యార్న్ పాత



రేటు కిలో రూ.152 ఉండగా రూ.16 పెరిగి రూ.168 చేరింది. అద్దకం పరిశ్రమలో వినియోగించే రసాయనాల ధరలు 30 శాతం పెరగడంతో అదనంగా మీటరు వస్త్రం తయారీకి రూ.5 నుంచి రూ.6 భారం పడుతున్నంది. ఇదిలా ఉంటే.. ప్రభుత్వం మాత్రం అందించిన ఆర్డర్లకు ధర తగ్గించడం గమనార్హం. దీంతో వస్త్ర పరిశ్రమ యజమానులు, అసాములు, కార్మికులు అందోళన చెందుతున్నారు. అంతంత మాత్రంగా నడుస్తున్న పరిశ్రమలు యార్న్ రేటుతో మూతపడే పరిస్థితి నెలకొంది. దీంతోపాటు 20 రోజులగా వస్త్రోత్పత్తి నిల్వలు పేరుకుపోయాయి.సర్కార్‌పైనే భారం..: యుద్ధ ప్రభావం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై తీవ్రంగా పడింది. సిరిసిల్ల పరిశ్రమకు దక్కాల్సిన ప్రభుత్వ అర్డర్లను ఇటీవలే టెండర్ల ద్వారా గుజరాత్‌కు చెందిన కంపెనీలకు అప్పజెప్పారు. దీంతో సిరిసిల్లకు దక్కాల్సిన రూ.60 కోట్ల ప్రభుత్వ ఆర్డర్లు దూరమయ్యాయి. ఇటు యుద్ధ ప్రభావంతో నూలు ధరలు పెరిగి.. పెట్టుబడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో వస్త్రోత్పత్తి భారమైంది. దీంతో కాటన్, పాలిస్టర్‌లోని 6 వేల మంది కార్మికులు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. యార్న్ రేటు పెరగడంతో కాటన్, పాలిస్టర్ పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. పెట్టుబడితో పాటు గిట్టుబాటు ధర రాకపోవడంతో పాటు నష్టాల్లో ఉండడంతో పరిశ్రమ నిర్వహణ కార్మికులకు ఉపాధిలేక ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉండాలని కార్మికులు వేడుకుంటున్నారు.రోజూ 18 లక్షల మీటర్ల వస్త్రోత్పత్తి: సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ప్రతిరోజూ 18 లక్షల మీటర్ల వస్త్రోత్పత్తి జరుగుతున్నది. పాలిస్టర్ పరిశ్రమలో 15 లక్షల మీటర్లు, కాటన్ పరిశ్రమలో 3 లక్షల మీటర్లు వస్త్రోత్పత్తి జరుగుతున్నంది. 18 వేల మరమగ్గాలపై పాలిస్టర్ వస్త్రోత్పత్తి జరగగా.. 4 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. 5 వేల మరమగ్గాలపై కాటన్ వస్త్రోత్పత్తి జరుగుతున్నది. రెండు పరిశ్రమల్లో 200 మంది యజమానులు, 1600 మంది అసాములు, 6 వేల మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. 20 రోజులుగా 3.60 కోట్ల మీటర్ల వస్త్రోత్పత్తి జరిగి వీటి నిల్వలు పేరుకుపోయాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం పరిశ్రమను ఆదుకోవాల్సి ఉండగా పట్టించుకోకపోవడమే ఇందుకు కారణం. ఇది ఇలాగే కొనసాగితే పాలిస్టర్, కాటన్ పరిశ్రమలు మూతపడి కార్మికులు రోడ్డునపడే పరిస్థితి వస్తది.క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం సహకరించాలి: క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం పరిశ్రమకు సహకరించాలి. గత బీఆర్ఎస్ సర్కార్ కరోనా లాంటి విపత్కర పరిస్థితిలోనూ బతుకమ్మ చీరెలు, తదితర ఆర్డర్లు ఇచ్చి సంక్షోభంలేకుండా చూసింది. యుద్ధ ప్రభావంతో యార్న్ రేట్లు పెరిగి.. కాటన్, పాలిస్టర్ పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడింది. పెట్టుబడితోపాటు గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంది. మీటరు వస్త్రానికి అదనంగా రూ.5 నుంచి రూ.6 భారం పడటంతో వస్త్రోత్పత్తి నిర్వహణ కష్టంగా మారింది. 20 రోజులుగా యార్న్ ధరలు పెరుగుతూ వస్తున్నాయి. ?ల ప్రభుత్వమే సహకరించి మాంద్యాన్ని నివారించాలి. వస్త్ర పరిశ్రమకు అండగా నిలవాలి.

# ఘోర రోడ్డు ప్రమాదం?

## ఆటోను ఢీకొట్టిన కారు, ఒకరు మృతి



మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలం పురుషోత్తమాయిగూడెం శివారులో ఈరోజు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. వేగంగా వచ్చిన కారు ఆటోను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.మా నిజం న్యూస్ తెలుసుకున్న వివరాల ప్రకారం, కురవి వైపు వెళ్తున్న ఆటోలో పిట్టల శ్రీనివాస్, పద్మ, గాలి అరుణ, కీరి, శేఖర్, రామసాని వెంకన్నతో పాటు డ్రైవర్ రవీందర్ ప్రయాణిస్తున్నారు. ఈ సమయంలో ఎదురుగా వచ్చిన కారు అదుపుతప్పి ఆటోను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న వారంతా గాయపడగా, రామసాని వెంకన్న తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ రామసాని వెంకన్న (55) మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మిగతా గాయపడిన వారికి చికిత్స కొనసాగుతోంది. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ప్రమాదానికి అధిక వేగమే కారణమై ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నోరా ఫతేహీపై ఫత్వా.. అశ్లీల సాహిత్యంపై మత పెద్దల అభ్యంతరం

### ఫత్వా జారీ చేస్తే ఏం అవుతుంది.?



కేరళ మార్చ్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కన్నడ చిత్రం 'కేడీ: ద డెవిల్' లోని 'సర్కే చునార్ తేరి సర్కే' పాట తీవ్ర వివాదాలకు దారితీసిన సంగతి తెలిసిందే. అయితే ఈ పాటలో నటించిన బాలీవుడ్ నటి నోరా ఫతేహీపై అలీగఢ్‌కు చెందిన ముస్లిం పర్సనల్ దారుల్ ఇఫ్తా అనే మతపరమైన సంస్థ ఫత్వా జారీ చేసింది. ఈ పాటలోని సాహిత్యం ఇస్లామిక్ బోధనలకు విరుద్ధంగా ఉందని సదరు సంస్థ పేర్కొంది. ఇటువంటి ప్రదర్శనలు సమాజంలో తప్పుడు సందేశాన్ని పంపుతాయని, ముఖ్యంగా ముస్లిం యువతను తప్పుదోవ పట్టిస్తాయని వారు తమ ఫత్వాలో పేర్కొన్నారు. మరోవైపు ఈ పాటకు దేశవ్యాప్తంగా వస్తున్న నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ పాటపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో ఈ విషయాన్ని ధృవీకరించారు.మరోవైపు ఈ వివాదంపై నోరా ఫతేహీ స్పందిస్తూ.. ఈ పాట హిందీ వెర్షన్‌లో తనకేమీ సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. మూడేళ్ల క్రితం సంజయ్ దత్ వంటి దిగ్గజ నటుడితో కలిసి నటించే అవకాశం రావడం, అలాగే ఇది 'నాయక్ నహీ ఖల్ నాయక్ హూ మై' వంటి ఐకానిక్ సాంగ్ రీమేక్ అని భావించి తాను అంగీకరించానని తెలిపారు. తనకు కన్నడ భాష తెలియదని, మేకర్స్ చెప్పిన అనువాదం అప్పట్లో అభ్యంతరకరంగా అనిపించలేదని ఆమె వివరణ ఇచ్చారు. ధ్రువ సర్జా హీరోగా, ప్రేమ్ దర్శకత్వంలో 1970ల నాటి బెంగళూరు నేపథ్యంతో తెరకెక్కిన 'కేడీ: ద డెవిల్' చిత్రం ఏప్రిల్ 30న విడుదల కానుంది.

ఫత్వా జారీ చేస్తే ఏం అవుతుంది.?

ఇస్లామిక్ పండితులు ఆధారంగా ఏదైనా ఒక విషయంపై ఇచ్చే వివరణే ఫత్వా. ఉదాహరణకు ఒక పాట లేదా సినిమా ఇస్లామిక్ నియమాలకు వ్యతిరేకంగా ఉందని వారు భావిస్తే, దానిని చూడకూడదని లేదా అది తప్పు అని ఫత్వా ఇస్తారు. అయితే ఫత్వాను గౌరవించి, సదరు వ్యక్తిని లేదా విషయాన్ని దూరం పెట్టే అవకాశం ఉంటుంది. దీనివల్ల వ్యక్తుల ప్రతిష్టకు భంగం కలగడం లేదా వారు సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. అయితే భారత్ వంటి ప్రజాస్వామ్య దేశాల్లో ఫత్వాకు ఎటువంటి చట్టపరమైన గుర్తింపు లేదు. ఫత్వా జారీ చేసినంత మాత్రాన పోలీసులు ఎవరినీ అరెస్టు చేయలేరు లేదా కోర్టులు దానిని తీర్పుగా పరిగణించవు. రాజ్యాంగం ప్రకారం దేశ చట్టాలే అత్యున్నతమైనవి.

# కోదండరాం, అమీర్ అలీ ఖాన్లకు సుప్రీంకోర్టులో చుక్కెదురు



హైదరాబాద్ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు కోదండరాం, అమీర్ అలీ ఖాన్ లకు సుప్రీం కోర్టులో చుక్కెదురయింది. తెలంగాణ హైకోర్టు తమపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేసి శాసనమండలి సమావేశాల్లో పాల్గొనేలా తమకు అవకాశం ఇవ్వాలని సుప్రీంకోర్టులో ఇద్దరూ పిటిషన్ దాఖలు చేసారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రస్తుత దశలో తాము మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని, మీరు ముందు హైకోర్టుకు ఎందుకు వెళ్లలేదని, హైకోర్టులో పిటిషన్ వేసి వాళ్లు కొట్టివేస్తే ఇక్కడికి రండి అంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. దీంతో కనీసం మరొక వాయిదా వేయాలని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోరగా, ఏప్రిల్ 22వ తేదీకి తదుపరి విచారణను వాయిదా వేసింది.

## నోటి ఆరోగ్యం.. మీ శరీర సౌభాగ్యం,

### చిన్నపాటి నిర్లక్ష్యం..మీ నోటి ఆరోగ్యానికి పెద్ద నష్టం..

డా అడ్డాల స్థానిక రమణయ్య పేట వద్ద ఉన్న ఆడబాల ట్రస్ట్ లో శ్రీ సత్య దంత వైద్యశాల వైద్యులు డా అడ్డాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మహిళలకు దంత ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన శ్రద్ధ పట్ల అవగాహన కల్పించి, అందరికీ టూత్ బ్రష్లు, టూత్ పేష్టుఅందచేసారు.ఈ సందర్భంగా డా అడ్డాల మాట్లాడుతూ "ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 20న జరుపుకుంటారని , నోటి ఆరోగ్యం అంటే కేవలం తెల్లటి దంతాల గురించి మాత్రమే కాదని, ఇది మొత్తం శరీర ఆరోగ్యానికి ప్రతిబింబం అని, నోటిలో బ్యాక్టీరియా పెరిగితే అది గుండె జబ్బులు, మధుమేహం మరియు ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చని అన్నారు, ?ఆరోగ్యకరమైన చిరునవ్వు కోసం ? రోజుకు రెండుసార్లు (ఉదయం మరియు పడుకునే ముందు) ఫ్లోరైడ్ ఉన్న టూత్‌పేస్ట్‌తో బ్రష్ చేయాలని, ?ఆహారం తీసుకున్న తరువాత నోటిని శుభ్రం గా ఒక నిమిషం పాటు పుక్కిలించాలని కోరారు, ?ఆహారపు అలవాట్ల లో చక్కెర పదార్థాలు, కూల్ డ్రింక్స్ మరియు జిగటగా ఉండే స్వీట్లను తగ్గించాలని, పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలు తీసుకోవాలని కోరారు. ?సిగరెట్లు, చుట్టలు మరియు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, ఇవి నోటి క్యాన్సర్‌కు ప్రధాన కారణం అవుతాయని, అలాగే ?చిగుళ్ళ నుండి రక్తం కారడం.?నోటి నుండి దుర్వాసన రావడం.?పళ్ళు సలపడం, ?నోటిలో తగ్గని పుండ్లు వంటి లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా దంత వైద్యుల ను సంప్రదించాలని సూచించారు. ?"ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యుడిని సంప్రదించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే పెద్ద సమస్యలను అరికట్టవచ్చని అన్నారు"ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి ఏమైంది? రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ? గన్ పార్క్ దగ్గర బీఆర్ఎస్ అందోళన

హైదరాబాద్ గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ప్లకార్డులతో నిరసన చేపట్టారు. గన్ పార్క్ వద్ద కాంగ్రెస్ "బాకీ కార్డులు" ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసనలో పాల్గొన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా తెలంగాణను ఆగం చేశారని ఆరోపిస్తూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. దివ్యాంగులకు బాకీ పడ్డ రూ.54,000 ఎక్కడ అని నిలదీశారు. నిరుద్యోగులకు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ? నిరుద్యోగ భృతి ఏమైంది? అంటూ ప్రశ్నించారు. ఆటో డ్రైవర్లకు ఇస్తామని చెప్పిన రూ.24,000లో, సంవత్సరానికి రూ.12,000 చొప్పున రెండు సంవత్సరాలుగా బాకీ ఉందని విమర్శించారు. వృద్ధులకు ఇవ్వాల్సిన నెలకు రూ.4,000 చొప్పున మొత్తం రూ.54,000 బాకీ ఎక్కడ అని ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డలకు ఇస్తామని చెప్పిన తులం బంగారం ఏమైందని నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర సంపాదనను దోచుకుంటూ, రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

## ఎంటీ పూల్లో హైడ్రాలిక్ లిఫ్ట్ షెడ్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన జిల్లా ఎస్పీ



మహబూబ్నగర్ జిల్లా మోటార్ ట్రాన్స్పోర్ట్ (ఓ) పూల్ లో హైడ్రాలిక్ లిఫ్ట్ (లాంచ్) స్థాపన కోసం షెడ్ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డి. జానకి, నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో వాహనాల నిర్వహణ అత్యంత కీలకమని తెలిపారు. హైడ్రాలిక్ లిఫ్ట్ (లాంచ్) ఏర్పాటు ద్వారా వాహనాలకు ఆయిల్ మార్పిడి, వాషింగ్ మరియు మరమ్మత్తులు సులభంగా, వేగంగా చేయుటకు వీలవుతుందని చెప్పారు. దీని వల్ల వాహనాల నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు, ఫీల్డ్ డ్యూటీలకు వాహనాలు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండేలా చేయవచ్చని వివరించారు. అలాగే, పోలీస్ శాఖలో అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా సేవలను మరింత మెరుగుపరచడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సిబ్బంది అందరూ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ శాఖ ప్రతిష్టను నిలబెట్టాలని సూచించారు. ఈ పూజా కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 628,342 ఉద్యోగాలు 20 నెలల్లో ఇచ్చారు టీడీపీ నేతలు

తిరుపతి జాబ్ క్యాలెండర్ ప్రకటించారు నారా లోకేష్. యువత మెరిట్ ట్రాన్స్పరెన్సీ టిడిపి కట్టుబడి ఉంది దానికే జాబ్ క్యాలెండర్ అనౌన్స్ చేసామని టీడీపీ నేత పనబాక లక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. లోకేష్ పాదయాత్ర చేసినప్పుడు చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు సమస్యలు యువతీ యువకుల సమస్యలు ఏపీ జిల్లాలో ఏ ఏ ప్రాముఖ్యత ఇవ్వాలి అక్కడ ఏ ఇండస్ట్రీస్ పెడితే ఉపయోగపడుతుంది అని ఆలోచనతో జరిగింది. మొట్టమొదటి సంతకం డీఎస్సీ మీద చేస్తామన్నారు అలాగే విద్యాశాఖ మంత్రి అవ్వగానే 3000 పైచిలుకు ఉద్యోగాలకు సంతకం చేశారు. దావుస్ పర్యటనలో 23 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి 25 లక్షలు ఉద్యోగాలని ఏర్పాటు చేశారు ఆ ఘనత కుటుంబ ప్రభుత్వానిదే. 628,342 ఉద్యోగాలు 20 నెలల్లో ఇచ్చారు విద్య పోలీస్ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న యూనివర్సిటీ పోస్టులు 1500. ఇచ్చిన హామీలన్నింటినీ కూడా పూర్తి చేస్తున్నాం దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశాం, 6000 పెన్షన్ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ లో భాగంగా డబ్బులను బ్యాంకులో వేశాను బియ్యం కిసాన్ కింద కూడా రైతులకు అకౌంట్లలో వేశాం. స్వయం అనే బ్రాండ్ ద్వారా మహిళా సాధికారతకు పెద్దపీట వేశారని అన్నారు.

శ్యాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ఎదురు చేస్తున్న నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ను విడుదల చేశారు హోం శాఖ విద్యాశాఖ ఆయుర్ ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ విభాగం సంబంధించి 20 ఏళ్లుగా నియామకాలు లేక ఇబ్బంది పడుతున్న చాక్ అన్నింటిలో మొదటగా గుర్తించి ముందుకెళ్లారు. పాట అన్నింటిని కూడా లీగల్ గా క్లియర్ చేసి జాబ్ కేలండర్ రిలీజ్ చేశారు. గతంలో జాబ్ క్యాలెండర్ అని చెప్పి నాలుగు గీసుకోవడానికి కూడా లేని క్యాలెండర్ విడుదల చేశారు ఆపద్దే మేము పోరాటం చేసాం. 28 రోజులు పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేశాం. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మాటిచ్చి ఎందుకు భర్తీ చేయలేదు. ఆల్రెడీ నియామకాలు చేసిన జాబ్స్ ని గుర్తించి వాటి జాబ్ కలలో చేశారు. ఆగస్టు నెలలో ఏ నియామకాలు అక్టోబర్లో ఏ నియామకాలు గ్రూప్ 1 గ్రూప్ 2 సంబంధించి ఏ నియామకాలు నోటిఫికేషన్ కు సంబంధించి ఎప్పుడు విధులు చేస్తావు అనే వాటిని చాలా క్లారిటీగా ఇచ్చాం. గతంలో డీఎస్సీ 16000 పోస్టులకు పైగా ఇచ్చాం 125 కేసులు ఉన్నాయో హైకోర్టులో 93 సుప్రీంకోర్టులో 10 కేసులు వేసి బీఎస్సీ ని ఆపాలని చూస్తే దాన్ని సాధించాం. ఉన్నత విద్యా మండల్లో ఉన్నటువంటి సమస్యలను క్లియర్ చేసి జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేశాం సత్యకుమార్ యాదవ్ కూడా 300కు పైగా హెల్త్ మిగిలిన శాఖలన్నింటిలో కూడా దీంట్లో యాడ్ చేస్తూ ముందుకు వెళ్తున్నాం. 6500 పోస్టులకు సంబంధించినటువంటి కానిస్టేబుల్ లకు స్కాలర్షిప్ తో పాటు నియామక పత్రాలు ఇచ్చాం. వైయస్ ప్రభుత్వం లో జాబ్ క్యాలెండర్ గురించి వెళ్లి అడిగితే రేప్ కేసు అత్యాయత్నం కేసు నమోదు చేశారు. గత ప్రభుత్వం 19 కేసులు జాబ్ క్యాలెండర్ మీద నిరుద్యోగ యువతీ యువకులపై కేసులు బనాయించారని అన్నారు.

గతంలో జాబ్ క్యాలెండర్ అడిగితే 11 మంది రౌడీ షీట్లను ఓపెన్ చేశారు. బైజుస్ కి విద్యాశాఖ తలకపెట్టారు ఆ పొద్దుపొద్దున కేసులు రామ పక్ష విద్యార్థితనంగానే పిడిఎఫ్ మీద కానీ ఏ విద్యార్థి సంఘాల మీద కేసును పెట్టిన వెంటనే తొలగించాము. ఒక్క సాక్షి పేపర్ తప్ప మిగతా అందరూ జాబ్ కేలండని స్వాగతించారని అన్నారు.డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది ఏ విధంగా అయితే కొత్త జీవితం లోకి అడిగిడుతుందో అదే విధంగా నారా లోకేష్ 10 వేల పోస్టులు రిలీజ్ చేసి జాబ్ క్యాలెండర్ ద్వారా యువతకు ఆనందం కలిగించారు. రాష్ట్రంలో యువతకు ఇదొక మేలుకొలుపు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి యువకులు అభివృద్ధి పనులు ముందుకు వెళ్తారు. యువగళంలో ఇచ్చిన మాటను పూర్తిస్థాయిలో నిలబెట్టుకుని ఉగాదికి అదేవిధంగా ఇచ్చిన మాటని నెరవేర్చారు. వైసిపి ప్రభుత్వం కూల్చే ప్రభుత్వం అయితే నిలబెట్టి కట్టేటువంటి ప్రభుత్వం మాది. గతంలో ఇచ్చిన హామీలు కన్నా ఎక్కువగా పనులు చేసి చూపిస్తున్నటువంటిది ఎన్డీఏ కూటమి. యువత అన్ని విధాల ముందుగా ఉండాలని ప్రయత్నం చేస్తున్నటువంటి నాయకుడు మా యువనేత నారా లోకేష్. యువ నాయకుడు నారా లోకేష్ కు ధన్యవాదాలని అన్నారు.

## లారీ లో అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం స్వాధీనం

### ముగ్గురు అరెస్ట్, లారీ సీజ్



మహబూబాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్, కురవి పోలీస్ సంయుక్త ఆపరేషన్లో భాగంగా అక్రమ సారాయి తయారీకి ఉపయోగించే నల్లబెల్లం రవాణాపై చర్యలు చేపట్టారు. చిత్తూరు నుండి మహబూబాబాద్ వైపు అక్రమంగా తరలిస్తున్న లారీని కురవి శివారు సోమ్లా తండా సమీపంలో ఆపి తనిఖీ చేయగా, అందులో సుమారు ?8,00,000 విలువైన 70 క్వింటాళ్ల నల్లబెల్లం మరియు 10 క్వింటాళ్ల పట్టిక స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులు గుగులోత్ సుమన్, ఆరెపల్లి మధు, బొల్లా విజయ్ కుమార్ లను అరెస్ట్ చేసి, లారీని సీజ్ చేసారు.

ఈ ఆపరేషన్లో టాస్క్ ఫోర్స్ సిఐ హతీరామ్, ఎస్సై తాహేర్ బాబా, కురవి ఎస్సైగండ్రాతి సతీష్, ఎస్సై జయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## దోర్నాల ఘాట్ రోడ్డులో 'దెయ్యాల మలుపు' వద్ద ప్రమాద నివారణ చర్యలు

### ఇన్వర్టెడ్ మిర్రర్ ఏర్పాటు



ఒంగోలు శ్రీశైలం ఘాట్ రోడ్డులోని అత్యంత ప్రమాదకరమైన బ్లాక్స్పాట్ 'దెయ్యాల మలుపు' వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు దోర్నాల పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో వైపాలెం సి.ఐ గారు, దోర్నాల పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించేలా ఇన్వర్టెడ్ మిర్రర్ (ఎనిలవతీబివట ఓతితీతీనీతీ) ఏర్పాటు చేశారు. ఈ మిర్రర్ ఏర్పాటు వల్ల డ్రైవర్లు ముందస్తుగా అప్రమత్తమై, ఎదురెదురు ఢీకొనే ప్రమాదాలను (ఊవజీట-నీని ఇనీశ్రీశ్రీతిబతినీనిబ) నివారించవచ్చని అధికారులు తెలిపారు. ప్రజల ప్రాణ రక్షణే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ఘాట్ రోడ్డులోని ఇతర ప్రమాదకర ప్రాంతాల్లో కూడా త్వరలో మరిన్ని భద్రతా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అనుసరించి, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## 6 గ్యారంటీల అమలు మోసాన్ని అసెంబ్లీలో ఎండగడతాం – కేటీఆర్

### బాకీ కార్డులతో కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టిన బి.ఆర్.ఎస్

### ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యంపై గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన

గన్ పార్క్ వద్ద భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యంపై ప్లకార్డులతో నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ఇచ్చిన "బాకీ కార్డులు" ప్రదర్శిస్తూ ప్రజలను మోసం చేసిన విధానాన్ని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఎండగట్టారు.మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్న ఈ నిరసనలో, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా తెలంగాణను ఆగం చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. దివ్యాంగులకు బాకీ పడ్డ రూ.54,000 ఎక్కడ అని నిలదీశారు. నిరుద్యోగులకు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ? నిరుద్యోగ భృతి ఏమైంది? అంటూ ప్రశ్నించారు.ఆటో డ్రైవర్లకు ఇస్తామని చెప్పిన రూ.24,000లో, సంవత్సరానికి రూ.12,000 చొప్పున రెండు సంవత్సరాలుగా బాకీ ఉందని విమర్శించారు. వృద్ధులకు ఇవ్వాల్సిన నెలకు రూ.4,000 చొప్పున మొత్తం రూ.54,000 బాకీ ఎక్కడ అని ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డలకు ఇస్తామని చెప్పిన తులం బంగారం ఏమైందని నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర సంపాదనను దోచుకుంటూ రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "మేము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, 'అభయహస్తం' మేనిఫెస్టోతో ప్రజలను నమ్మబలికి ఓట్లు దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇవాళ మూడో బడ్జెట్ ప్రవేశపెడుతున్నప్పటికీ ఆ హామీలకు చట్టబద్ధత కల్పించకుండా, నిధులు కేటాయించకుండా ప్రజలను వంచిస్తోంది. ఈ మోసాన్ని నిలదీయడానికే అమరవీరుల స్తూపం సాక్షిగా ఈ నిరసన చేపట్టాం" అని అన్నారు."జేమ్స్ బాండ్ల మాదిరిగా బాండ్ పేపర్లు రాసిచ్చి, 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు మూడో బడ్జెట్లో కూడా 'గ్యారెంటీ' అన్న మాట లేకుండా, 'డిక్లరేషన్' అన్న మాట లేకుండా ప్రతి వర్గాన్ని వంచిస్తున్నారు" అని కేటీఆర్ విమర్శించారు.కేటీఆర్ ప్రభుత్వం పై పలు కీలక అంశాలపై ప్రశ్నలు లేవనెత్తారు. బలహీన వర్గాలకు లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి, మూడు బడ్జెట్లు కలిపినా 20 వేల కోట్లకు మించకుండా కేటాయించడాన్ని ప్రశ్నించారు. వృద్ధులు, వితంతువులు ఎదురుచూస్తున్న రూ.4,000 పెన్షన్ ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.మహిళలకు 18 ఏళ్లు నిండిన కోటి 58 లక్షల మందికి ఇస్తామని చెప్పిన రూ.2,500 మహాలక్ష్మి పథకం ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5 లక్షల దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్ హామీ అమలు చేయాలన్నారు.

రైతులకు రైతు భరోసా పేరుతో రూ.15,000 ఇస్తామని చెప్పి, ఇప్పటికే ఉన్న రైతుబంధునే అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. సంక్రాంతికి రావాల్సిన డబ్బులు ఉగాది దాటినా రాకపోవడం ప్రభుత్వ వైఫల్యమని అన్నారు.ఉద్యోగాల విషయంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 11,900 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, ఇది యువతను మోసం చేయడమేనని పేర్కొన్నారు."మీరు రాసిచ్చిన బాండ్ పేపర్లు ఇవాళ నీటి మీద రాతలైపోయాయి. శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో ప్రతి అడుగునా రాష్ట్ర ప్రజల తరపున మిమ్మల్ని నిలదీస్తాం. హామీలు నిలబెట్టుకోకపోతే వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని కేటీఆర్ హెచ్చరించారు.

## ఖతార్లోని కీలక రస్ లఫాన్ గ్యాస్ క్షేత్రం సహా చమురు రిఫైనరీలపై ఇరాన్ భీకర దాడులు

**నౌకలపైకీ క్షిపణులు, డ్రోన్లు..ఇజ్రాయెల్ ఉత్తర విద్యుత్ గ్రిడ్ పైనా దాడి..**

**లక్షల మంది షెల్టర్ లోకి**

**సౌత్ పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడితో ఇరాన్ ప్రతీకారం**

**ప్రపంచ దేశాల్లో కలవరం..118 డాలర్లకు చేరిన చమురు ధర**

**ప్రపంచ స్టాక్ మార్కెట్ల భారీ పతనం...పశ్చిమాసియాకు అమెరికా సైనికుల తరలింపు**

**ఇరాన్ దాడులను ఖండించిన సౌదీ, యూఏఈ...**

**ఇరాన్ దౌత్యవేత్తలను బహిష్కరించిన ఖతార్**

**పలు దేశాల నేతలతో మాట్లాడిన మోదీ**

దుబాయ్: పశ్చిమాసియా యుద్ధం పతాక స్థాయికి చేరింది. గల్ఫ్లోని చమురు, గ్యాస్ క్షేత్రాలపై గురువారం ఇరాన్ చేసిన భీకర దాడులు కల్లోలం రేపాయి. పలు రిఫైనరీలు మంటల్లో చిక్కుకున్నాయి. నౌకలపైనా ఇరాన్ దాడులతో విరుచుకుపడింది. ఇజ్రాయెల్పై వరుస దాడులు చేసింది. అత్యంత కీలకమైన చమురు వ్యవస్థలపై దాడులతో ప్రపంచ దేశాల్లో కల్లోలం రేగింది. బ్యారెల్ ముడి చమురు ధర ఒక దశలో 118 డాలర్లకు చేరింది. స్టాక్ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. ఒక్కరోజులోనే భారత్లో రూ. 12.87 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. మరోవైపు పశ్చిమాసియాకు వేల మంది సైనికులను పంపాలని అమెరికా నిర్ణయించినట్లు వచ్చిన వార్తలు మరింత కలవరం రేపాయి. భూతల పోరు మొదలైతే యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందో అనే ఆందోళనలు పెరిగాయి. ఇప్పటికే అంతర్జాతీయంగా చమురు సరఫరాకు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో చమురు క్షేత్రాలపై దాడులు మరింత వణుకు పుట్టిస్తున్నాయి.



పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై గురువారం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిఖ్, మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంలతో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్లో మాట్లాడారు. ఉద్రిక్తతలు తగ్గాలని, శాంతి, సుస్థిరత నెలకొనాలని ఆకాంక్షించారు. హర్మూజ్ జల సంధిద్వారా నౌకల రవాణా సురక్షితంగా సాగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. చర్చలు, దౌత్యం ద్వారా సమస్య పరిష్కారం గురించి మెక్రాన్తో మాట్లాడినట్లు ఎక్స్లో మోదీ పేర్కొన్నారు.

## నాసిరకం విత్తనాలతో నష్టపోయామంటూ వరి కంకులతో రైతుల ధర్నా

ఖమ్మం సత్తుపల్లి పట్టణంలోని వెంకటరమణ సీడ్స్ ముందు తమకు విక్రయించిన శ్రీరామ్ సీడ్స్ వారి ఆర్ఎన్ఆర్ 15048 విత్తనాలతో వరి కంకుల నిండా తాలు గింజలు వచ్చి నష్టపోయామంటూ ఆందోళనకు దిగిన రైతులు సిద్ధారం, రేజర్ల, గౌరు గూడెం గ్రామాలకు చెందిన రైతులు వెంకటరమణ సీడ్స్ షాపు యందు శ్రీరామ్ సీడ్స్ వారి ఆర్ఎన్ఆర్ 15048 విత్తనాల 20 ఎణ ల బ్యాగ్ ను 1300 రూపాయల చొప్పున 200 బ్యాగులను కొనుగోలు చేసి సుమారు 500 ఎకరాలలో వరి పంట వేశారు..వరి ఈనిన తర్వాత అధిక శాతం కంకులలో తాలువడ్లు రావడంతో వెంకటరమణ సీడ్స్ షాప్ యజమాని ప్రసాదని సంప్రదించడంతో సీడ్స్ వారికి తెలుపుతానంటూ కాలయాపన చేస్తూ పట్టించుకోక పోవడంతో వ్యవసాయ అధికారి యా కీ కూడా తమ సమస్యను తెలిపారు.. ఎంతకు షాప్ అతను పట్టించుకోకపోవడంతో గత ఆరు రోజుల నుండి అతన్ని కలవడానికి ప్రయత్నిస్తున్నా కానీ షాప్ యజమాని షాప్ ను మూసి వెళ్ళిపోతున్నాడని ఈరోజు సుమారు 40 మంది రైతులు ఆందోళనకు దిగారు ..ఈ రోజు కూడా షాప్ అతను మూసి వెళ్లడంతో తమకు దిక్కు ఎవరని ప్రశ్నిస్తూ తాము వెంకటరమణా సీడ్స్ షాపులో విత్తనాలు కొని నాశనమయ్యామని తమను ప్రభుత్వమే ఆదుకొని నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు

## ముఖ్యమంత్రి పర్యటనలో అప్రమత్తంగా ఉండండి.

### ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజులు పాటు తిరుపతి, తిరుమల పర్యటన ఉండడంతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులందరూ అప్రమత్తంగా పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారుల ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించనున్న మార్గాలలో జరుగుతున్న ఏర్పాట్లు, పారిశుద్ధ్య పనులను శుక్రవారం ఉదయం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్చి 20,21 తేదీల్లో ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా తిరుపతి, తిరుమల కు రానున్నారని, ముఖ్యమంత్రి పర్యటన మార్గాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్లపైన ఎటువంటి గుంతలు లేకుండా చూడాలని, డివైడర్ల మధ్యలో మొక్కలు కత్తిరించాలని, రోడ్డు పక్కన మట్టి, విరిగిన చెట్ల కొమ్మలు లేకుండా శుభ్రం చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలిపిరి, జూ పార్కు రోడ్ల పక్కన ఎటువంటి దుకాణాలు పెట్టకుండా చూడాలని తెలిపారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



హైదరాబాద్ కు చెందిన ముత్తా గౌతమ్ దంపతులు టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు శుక్రవారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్రకు విరాళం డీడీని అందజేశారు.

# నాలుగో స్తంభానికే ద్రోహమా?

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటానికి బీజేపీ అండ
## పాలకుల కన్ను.. జర్నలిస్టుల స్థలాలపైనేనా?
## సొంతింటి కోసం కలం యోధుల పోరు..
## కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని బీజేపీ డిమాండ్
## ఆ హామీలు ఏమయ్యాయి పొంగులేటి? జర్నలిస్టుల దీక్షా శిబిరంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సూటి ప్రశ్న

**ఖమ్మం ప్రతినిధి మార్చి 20 (ప్రజాబలం)** ఖమ్మం సమాజంలో ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉంటూ, అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో విలేకరులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు బీజేపీ పూర్తి మద్దతు ప్రకటించింది. శుక్రవారం ఈ దీక్షా శిబిరాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు సందర్శించి జర్నలిస్టుల







పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని, స్థానిక మంత్రుల నిర్లక్ష్యాన్ని వారు తీవ్రంగా ఎండగట్టారు. అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు గుప్పించిన కాంగ్రెస్ నాయకులు, గద్దెనెక్కాక ఏ వర్గాన్నీ దగా చేయకుండా వదిలిపెట్టలేదని విమర్శించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విలేకరులను మోసం చేయడం పాలకుల పతనానికి నాంది అని వారు హెచ్చరించారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల తీరుపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే, తన సొంత డబ్బులతో ఇళ్లు నిర్మించి ఇస్తానని గొప్పలు చెప్పిన మంత్రి పొంగులేటి.. ఇప్పుడు ఆ మాటలను ఎందుకు నిలబెట్టుకోవడం లేదని నిలదీశారు. ఎస్సార్ గార్డెన్స్ (ఫంక్షన్ హాల్) వెనుక జర్నలిస్టుల కోసం గతంలో కేటాయించిన భూమిపై కొందరు పెద్దల కన్ను పడిందని, దాన్ని కబ్జా చేసే ఉద్దేశంతోనే పంపిణీలో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, ఈ న్యాయమైన సమస్యను పరిష్కరించాల్సింది పోయి ఈ వ్యవహారంలో తనను లాగొద్దంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దాటవేత ధోరణి అవలంబించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు అవినీతి, భూకబ్జాలతో వేల కోట్లు వెనకేసుకుంటున్న నాయకులు, సమాజం కోసం పనిచేసే విలేకరుల సొంతింటి కలను నెరవేర్చడంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని బీజేపీ నేతలు ప్రశ్నించారు. ప్రభుత్వం కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసే ప్రక్రియను తక్షణమే వేగవంతం చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విలేకరుల పక్షాన నిలబడి ఆందోళనలను తీవ్రతరం చేస్తామని, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మందడపు సుబ్బారావు, రవి రాథోడ్, మంద సరస్వతి,

# భారత సైన్యంలో నియామకానికి ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 20 :** భారత సైన్యంలో నియామకానికి ఆన్‌లైన్ నమోదు, దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. వివిధ కేటగిరీలలో నియామకానికి సంబంధించి అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించవచ్చని, అగ్నివీర్ కేటగిరీలలో అవివాహిత యువత కోసం నియామక నోటిఫికేషన్ 13 ఫిబ్రవరి 2026న www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో విడుదల చేయడం జరిగింది. సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు అయిన ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం,హనుమకొండ, హైదరాబాద్,జగిత్యాల,జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్,ఖమ్మం,కుమురం భీమ్ ఆ సి ఫా బా ద్ , మ ం హ ా బ ూ బ్ న గ ర్ , మెదక్,మహబూబాబాద్, మంచిర్యాల, మెడ్చల్ మల్కాజిగిరి,ములుగు, నాగర్‌కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన నివాసితుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్,అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్,అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (10వ తరగతి),అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (8వ తరగతి) కేటగిరీలలో నియామకం జరుగుతుంది. అభ్యర్థులు తమ అర్హతల ఆధారంగా ఏ 2 కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చు. అగ్నివీర్ కేటగిరీలకు గరిష్ట వయోపరిమితి 21 సంవత్సరాల నుండి 22 సంవత్సరాలకు పెంచబడింది. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష (జజుజు) 13 భాషల్లో (తెలుగు సహా) నిర్వహించబడుతుంది. ఐ.టి.ఐ. , డిప్లొమా, ఎన్.సి.సి. అర్హతలు కలిగిన అభ్యర్థులకు అదనపు మార్కులు ఉంటాయి. దరఖాస్తులు కేవలం ఆన్ లైన్ లో ఞఞ.యశీఱఅఱఅఎఱఋఋఱతీఎ. అఱఛ. అఅ వెబ్‌సైట్ ద్వారా ఏప్రిల్ 1, 2026 లోగా సమర్పించాలి. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష (CEE) తాత్కాలికంగా జూన్ 1, 2026 నుండి జూన్ 15, 2026 వరకు నిర్వహించబడుతుంది. అడ్మిట్ కార్డులు అదే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు ఇతర సమాచారం కోసం www.joinindianarmy.nic.in వెబ్‌సైట్ లో సంప్రదించవచ్చు. తమ నమోదు చేసిన ఈ–మెయిల్ ఐడీలను చెక్ చేయాలి. మరిన్ని వివరాల కోసం సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్‌ను 040–27740059 నంబర్ ద్వారా సంప్రదించవచ్చు. నియామక ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్, నిష్పక్షపాత, పారదర్శకంగా జరుగుతుంది. ఎవరైనా మధ్యవర్తులు,మోసగాళ్లు ఉద్యోగం కల్పిస్తామని చెప్పినా నమ్మవద్దు. కేవలం కష్టపడి సిద్ధమవడం ద్వారా మాత్రమే మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. మధ్యవర్తులు/ఏజెంట్లకు ఇందులో ఎలాంటి పాత్ర లేదు.




# శ్రీరామనవమి కళ్యాణోత్సవంపై సమీక్ష

## భక్తులకు మెరుగైన ఏర్పాట్లు చేస్తాం ఈఓ రమాదేవి



**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ మార్చి –20** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 27న జరగబోయే శ్రీరామనవమి కళ్యాణోత్సవం ఏర్పాట్లకై ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఆలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి దర్శనానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని. దర్శనం, తాగునీరు, ప్రసాదం, పార్కింగ్, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు.

భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకునేలా సమన్వయంతో పనిచేయాలని ఈవో పేర్కొన్నారు.

# జనగణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 20 :** జనగణన–2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక అధికారి,జిల్లా జనగణన అధికారి పాపయ్య, ఉపగణాంక అధికారి, అదనపు జనగణన అధికారి రాజేందర్ లతో కలిసి మండల ప్రణాళిక గణాంక అధికారులు, సాంకేతిక సహాయకులకు జనగణన ప్రక్రియ, యాప్ నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కల ప్రాతిపదిక ఉపయోగపడుతుందని తెలిపారు. జనగణన విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యాప్ ద్వారా జనగణన చేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అవసరమని, ఈ తరుణంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని,కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, ఏప్రిల్ మొదటి వారం నుండి సన్నాహక పనులు జరుగుతాయని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. మండల ప్రణాళిక గణాంక అధికారులు చార్జ్ క్లర్క్/అసిస్టెంట్ ఛార్జ్ క్లర్క్ లుగా, కంప్యూటర్ ఆపరేటర్లు సాంకేతిక సహాయకులుగా తమకు నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. శిక్షకులు నేర్పించే అంశాలను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, శిక్షణలో పొందిన అవగాహనతో క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం జుక్కల్ మండలంలో పర్యటించి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ముందుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం కింద జుక్కల్ మండలంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల పనుల పురోగతిని సబ్ కలెక్టర్ కిరణ్మయి తో కలిసి పరిశీలించారు. నిర్మాణ నాణ్యత, పనుల వేగం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ..

తదనంతరం ఆక్సిజన్ పార్క్‌ను సందర్శించి అక్కడి అభివృద్ధి పనులను పరిశీలించారు. పార్క్‌లో వృక్షాల సంరక్షణ, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.

ఆపై కేజీబీవీ (ఖ+దీఎ) విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు.

ఈ రోజు మెనూలో క్యారెట్ కర్రీ, సాంబారు, టమాట చారు, కోడి గుడ్డు, పెరుగు, నెయ్యి అందిస్తున్నట్లు గమనించారు. ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారితో ముచ్చటిస్తూ వారి విద్య, వసతి, ఆహారం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఇందులో పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, ఎవశీ రాజు, ఞూా మురళి, తహసిల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

... జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.

## పట్లూర్ మైనార్టీ సహోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు పట్లూర్ గ్రామ సర్పంచ్ పరుశురాం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 20 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి మండల మైనార్టీ సహోదరులకు పవిత్రమైన రంజాన్ పండుగ శుభాకాంక్షలు పట్లూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సేవకులు గ్రామ సర్పంచ్ పరుశురాం, తెలిపారు,పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస ప్రార్థనలో దేవుని ధ్యానంలోగడపడం మంచిదే అని తెలిపారు రంజాన్ మాసంలో బీదలకు సహాయం చేయడం ఆకలి ఉన్నవారికి ఆహారము ఇవ్వడం వస్త్రములు లేనివారికి నూతన వస్త్రములుసహాయం చేయడం బీదలకు వారికి కావలసిన సహాయం రంజాన్ మాసంలోఇలా చేయడం వల్ల అల్లా దువా ఆశీర్వాదం పొందడం దేవునితో ముఖాముఖి మాట్లాడడం ఇలాంటి అద్భుత కార్యాలు ఈ రంజాన్ మాసంలో జరుగుతాయని తెలిపారు పండగ సందర్భంగా ఒకరిని ఒకరు కలసి సలాం పెట్టి ఒకరిని ఒకరుకౌగిలించుకొని ప్రేమ అనురాగాలతో పండగ జరుపుకోవాలని తెలిపారుముఖ్యంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా రంజాన్ పండుగ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియపరచడం జరుగుతుందని తెలిపారు

## తెలంగాణ ప్రజలకు మంత్రి దామోదర రాజనర్సింహ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 20 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంత్రి దామోదర్ రాజనర్సింహ, తెలంగాణ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు, శ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరం, ప్రతి కుటుంబానికి, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం తీసుకురావాలని, మంత్రి ఆకాంక్షించారు, కొత్త సంవత్సరంలో కాలం అనుకూలించి, సమృద్ధిగా వానలు కురిసి, పాడిపంటలు బాగా పండుతూ, రైతుల కుటుంబాల్లో ఆనందాలు వెల్లి విరియాలని, ఆయన ఆకాంక్షించారు మన సంస్కృతి సాంప్రదాయాలను, ప్రతిబింబించే, ఈ ఉగాది పండుగను ప్రతి ఒక్కరు ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని అన్నారు

## వీర్లపల్లి మైనార్టీ సహోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన గ్రామ సర్పంచ్ ఎన్ సుక్కారెడ్డి





**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 20 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా;** మర్పల్లి మండలం వీర్లపల్లి గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన గ్రామ సర్పంచ్ సుక్కారెడ్డి 30 రోజులు ఉపవాస ప్రార్థనలో దేవుని సన్నిధిలో గడపడం చాలా సంతోషంగా ఉందని గ్రామ సర్పంచ్ సుక్క రెడ్డి ,సంతోషం వ్యక్తపరిచారు ఇఫ్తార్ విందులో మైనార్టీ పెద్దలు సహోదరులు గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ సుక్క రెడ్డి, ఇఫ్తార్ విందులో పాల్గొన్నట్టు తెలిపారు

## జిల్లా ప్రజలకు రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రతినిధి ,, ప్రజాబలంమార్చ్ 20 జిల్లా** ప్రజలకు రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాల (జకాత్) ద్వారా ఈ పవిత్ర మాసం సహనాన్ని, సేవాభావాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగ శాంతి, సౌహార్ద్రం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని,

ప్రతి ఒక్కరూ ఆనందంగా, మత సామరస్యంతో ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం మరింత బలపడాలని, అందరికీ ఆరోగ్యం, సంతోషం కలగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## ఇంద్రకీలాద్రిపై వైభవంగా వసంత నవరాత్రులు: కనకాంబరాలు, గులాబీలతో జగన్మాతకు ప్రత్యేక పుష్పార్చన

విజయవాడ, మార్చి 20, ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శ్రీ పరాభవ నామ సంవత్సర వసంత నవరాత్రు ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శుక్రవారం పూజా మండపంలో జగన్మాతకు విశేష పుష్పార్చన నిర్వహించారు.నేత్రపర్వంగా పుష్పార్చన:శాస్త్రోక్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మవారిని కనకాంబరములు మరియు గులాబీ పూలతో అత్యంత సుందరంగా అలంకరించి అర్చించారు. రంగురంగుల పుష్పాల సుగంధాల మధ్య జరిగిన ఈ పుష్పార్చన సేవను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని తన్మయత్వం చెందారు.ఈ విశేష పూజా కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ఎయా దంపతులు అమ్మవారికి పుష్పాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.పాలనాపరమైన బాధ్యతలు:ఇదే రోజున డా. జి. లక్ష్మీశ విజయవాడ నగర పాలక సంస్థ (ఎఓఅ) ప్రత్యేక అధికారిగా కూడా బాధ్యతలు స్వీకరించారు. ఒక పక్క నూతన బాధ్యతలు చేపట్టడం, మరోపక్క అమ్మవారి సేవలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తృ మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వంద శాతం ఆస్తిపన్నులు వసూలు చేయండి మున్సిపల్ అధికారులకు చైర్మన్ పుల్కం రాజు ఆదేశం



**ప్రజాబలం ప్రతినిధి వేములాడ మార్చి -20** వేములవాడ మున్సిపాలిటీలో బకాయిలో ఉన్న పన్నులను కట్టేలా చూడాలని ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో, మున్సిపాలిటీకి రావాల్సిన ఆస్తిపన్ను బకాయిలను వంద శాతం వసూలు చేయాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మార్చి నెలాఖరు సమీపిస్తున్నందున నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.

?ప్రతిరోజూ ఉదయమే ప్రత్యేక బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయికి వెళ్లి పన్నులు వసూలు చేయాలని, ఎక్కడైనా జాప్యం జరిగితే సహించేది లేదని స్పష్టం చేశారు. పన్నుల వసూళ్ల సమయంలో అధికారులు, సిబ్బంది ప్రజలతో అత్యంత మర్యాదగా వ్యవహరించాలని, అదే సమయంలో పన్నులు చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి పన్నులే ప్రధాన వనరులని, ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

?ఆస్తిపన్ను వసూళ్ల ప్రక్రియలో పాలకవర్గ సభ్యులు కూడా అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఒకవేళ వసూళ్లలో ఎవరైనా అధికారులు లేదా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని చైర్మన్ హెచ్చరించారు. ముఖ్యంగా మొండి బకాయిదారుల విషయంలో కచ్చితంగా వ్యవహరించాలని, పన్నులు చెల్లించని పక్షంలో మున్సిపల్ చట్టం ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మేనేజర్ సంపత్ రెడ్డి, ఏ ఈ అనన్య, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సుకుమార్, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి పేరనున్న భూమిని సమానంగా పంచాలి

### అన్నదమ్ముల సమస్యలోకి పొంగులేటిని, దయాకర్‌రెడ్డిని లాగొద్దు తండ్రి పేరనున్న భూమిని కాజేసేందుకు యత్నం మీడియా సమావేశంలో కొప్పుల రమేష్ అన్నదమ్ములు

**ఖమ్మం ప్రతినిధి మార్చి 20 (ప్రజాబలం)** ఖమ్మం తల్లి పేరనున్న భూమిని ఆమె ఐదుగురు కొడుకులకు సమానంగా పంచాలని వారసులు కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో కొప్పుల రమేష్, కొప్పుల నాగేశ్వరరావు, కొప్పుల జనార్దన్, కొప్పుల జైపాల్, కొప్పుల నాగేశ్వరరావు తండ్రి జైపాల్ కోరారు. ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెంకు చెందిన వారు మీడియాతో మాట్లాడుతూ తీర్థాల రెవెన్యూలోని760 సర్వే నెంబర్‌లో కొప్పుల పేరమ్మ పేరు మీద ఉన్న 4.13 కుంటలు వట్నట్ట భూమిని కొప్పుల రామారావు తన భార్య సుధారాణి పేరు మీద, ఎకరం ఒక కుంట మాగాణిని అతని కొడుకు ప్రఫుల్లకుమార్ పేరు మీద దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తెలిపారు. ఇది తెలుసుకున్న రామారావు తల్లి వీరమ్మ దానిని రద్దు చేయించి, తన ఐదుగురు కొడుకులకు సమానంగా పంచాలని వీలునామా రాసిందని, అఫిడవిట్‌లో పేర్కొందనితెలిపారు కొప్పుల పుల్లయ్య పేరు మీద ఉన్న 5 ఎకరాల 32 కుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు రామారావు యత్నిస్తున్నాడని ఆరోపించారు. ఇది అన్నదమ్ముల, పాలెభాగాల సమస్య అని అన్నారు. ఇందులోకి అనవసరంగా మంత్రి పొంగులేటిని, ఆయన క్యాంప్ ఆఫీస్ ఇన్‌ఛార్జి దయాకర్‌రెడ్డిని లాగుతున్నారని, ఇది సరి కాదని పేర్కొన్నారు. తమ సమస్యకు, పొంగులేటికి, దయాకర్‌రెడ్డికి సంబంధం లేదని స్పష్టం చేశారు. మంత్రి అంటే గిట్టని వారు కొప్పుల రామారావు, జగదీష్‌తోటి రాజకీయంగా పూయాలని చూస్తున్నారని పేర్కొన్నారు తమ సమస్యను తామే పరిష్కరించకుంటామన్నారు. దీనికి రాజకీయం పూయవద్దని సూచించారు




## శ్రద్ధగా చదవాలి.. ఉన్నత స్థానాల్లో స్థిరపడాలి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### మండేపల్లి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఆకస్మిక తనిఖీ





**రాజన్న సిరిసిల్ల జిల్లా/తంగళ్ళపల్లి, మార్చి -20 (ప్రజాబలం ప్రతినిధి)**విద్యార్థులు నిత్యం శ్రద్ధగా చదవాలని, ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలడకళాశాలలో కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, సిబ్బంది హాజరు రిజిస్టర్, కిచెన్, స్టోర్ రూం పరిశీలించారు. స్టోర్ రూమ్ లో సరుకుల నాణ్యత తనిఖీ చేశారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఆహార పదార్థాలను పరిశీలించారు. హాస్టల్ ఆవరణలో పలు అభివృద్ధి పనుల పురోగతి పై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులను పరీక్షల మధ్య విరామ సమయం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. శ్రద్ధగా అన్ని పాఠ్యాంశాలు మరోసారి చదవాలని, సమాధానాలు రాయాలని సూచించారు. మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్ట్ లలో పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.

# మర్పల్లి ముస్లిం సహోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు మహమ్మద్ గౌసో ద్దీన్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 20 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం మర్పల్లి మండల మైనార్టీ సహోదరులకు పవిత్రమైన రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పెద్దలు మొహమ్మద్ గౌసో ద్దీన్ పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస ప్రార్థనలో దేవుని ధ్యానంలోగడపడం మంచిదే అని తెలిపారు రంజాన్ మాసంలో బీదలకు సహాయం చేయడం ఆకలి ఉన్నవారికి ఆహారము ఇవ్వడం వస్త్రములు లేనివారికి నూతన వస్త్రములుసహాయం చేయడం బీదలకు వారికి కావలసిన సహాయం రంజాన్ మాసంలోఇలా చేయడం వల్ల అల్లా దువా ఆశీర్వాదం పొందడం దేవునితో ముఖాముఖి మాట్లాడడం ఇలాంటి అద్భుత కార్యాలు ఈ రంజాన్ మాసంలో జరుగుతాయని తెలిపారు పండగ సందర్భంగా ఒకరిని ఒకరు కలిసి సలాం పెట్టి ఒకరిని ఒకరుకౌగిలించుకొని ప్రేమ అనురాగాలతో పండగ జరుపుకోవాలని తెలిపారుముఖ్యంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా రంజాన్ పండుగ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియపరచడం జరుగుతుందని తెలిపారు

# వికారాబాద్ ముస్లిం సహోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనా గారి కొండల్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 20 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం వికారాబాద్,మైనార్టీ సహోదరులకు పవిత్రమైన రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, డాక్టరేట్ అవార్డు గ్రహీత, సనా గారి కొండల్ రెడ్డి, పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస ప్రార్థనలో దేవుని ధ్యానంలోగడపడం మంచిది అని తెలిపారు రంజాన్ మాసంలో బీదలకు సహాయం చేయడం ఆకలి ఉన్నవారికి ఆహారము ఇవ్వడం వస్త్రములు లేనివారికి నూతన వస్త్రములుసహాయం చేయడం బీదలకు వారికి కావలసిన సహాయం రంజాన్ మాసంలోఇలా చేయడం వల్ల అల్లా దువా ఆశీర్వాదం పొందడం దేవునితో ముఖాముఖి మాట్లాడడం ఇలాంటి అద్భుత కార్యాలు ఈ రంజాన్ మాసంలో జరుగుతాయని తెలిపారు పండగ సందర్భంగా ఒకరిని ఒకరు కలిసి సలాం పెట్టి ఒకరిని ఒకరుకౌగిలించుకొని ప్రేమ అనురాగాలతో పండగ జరుపుకోవాలని తెలిపారుముఖ్యంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా రంజాన్ పండుగ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియపరచడం జరుగుతుందని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనా గారి కొండల్ రెడ్డి, తెలిపారు

# మర్పల్లి ముస్లిం సహోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు ప్రముఖ వ్యాపారవేత నీలి శ్రీకాంత్




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 20 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి మండల మైనార్టీ సహోదరులకు పవిత్రమైన రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ వ్యాపారవేత నీలి శ్రీకాంత్, పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస ప్రార్థనలో దేవుని ధ్యానంలోగడపడం మంచిదే అని తెలిపారు రంజాన్ మాసంలో బీదలకు సహాయం చేయడం ఆకలి ఉన్నవారికి ఆహారము ఇవ్వడం వస్త్రములు లేనివారికి నూతన వస్త్రములుసహాయం చేయడం బీదలకు వారికి కావలసిన సహాయం రంజాన్ మాసంలోఇలా చేయడం వల్ల అల్లా దువా ఆశీర్వాదం పొందడం దేవునితో ముఖాముఖి మాట్లాడడం ఇలాంటి అద్భుత కార్యాలు ఈ రంజాన్ మాసంలో జరుగుతాయని తెలిపారు పండగ సందర్భంగా ఒకరిని ఒకరు కలిసి సలాం పెట్టి ఒకరిని ఒకరుకౌగిలించుకొని ప్రేమ అనురాగాలతో పండగ జరుపుకోవాలని తెలిపారుముఖ్యంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా రంజాన్ పండుగ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియపరచడం జరుగుతుందని తెలిపారు

# రాష్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు ఏటూరునాగారం ఎస్ఐ మహేష్ హెచ్చరిక



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి 20 03 2026** మండలం కేంద్రంలో రాష్ డ్రైవింగ్ చేస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహేష్ హెచ్చరించారు. పోలీసు స్టేషన్ ఆవరణంలో శు క్రవారం యువతతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మహేష్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించకుండా వేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆయన అన్నారు. అంతేకాకుండా యువత రోడ్ల పై నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి నిబంధనల ఉల్లంఘనల పై కేసులు నమోదు చేస్తామన్నారు.ప్రజల భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు సరైన మార్గ దర్శకత్వం ఇవ్వాలని సూచించారు. రూల్స్ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## నల్గొండ పట్టణంలో అశా వర్కర్ల అందోళన

నల్గొండ గడియారం సెంటర్ వద్ద మండు ఎండలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల నిరసన ట్రాఫిక్ జామ్ కు దారి తీసింది. స్థానిక మంత్రి కార్యాలయం ఇందిరా భవన్ ను సిఐటియు ఆశ వర్కర్ల యూనియన్ ముట్టడించింది. ఈ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు. ఇందిరా భవన్ ముందు నిరసనకారులు బైఠాయించారు. ఆశా వర్కర్లకు రూ. 18,000/- ఫిక్స్డ్ వేతనం వెంటనే అమలు చేయాలి. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలి. ఆశాల అన్ని సమస్యల పరిష్కారానికి ఎన్ఎహ్ఎం కింద తగిన నిధులు కేటాయించాలి.. ఆశా వర్కర్లపై పెరుగుతున్న పనిభారం తగ్గించి, అదనపు భత్యాలు ఇవ్వాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆశా వర్కర్లకు కూడా వర్తింపజేయాలని అన్నారు. గర్భిణీలు, శిశు సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశాలకు ప్రత్యేక గౌరవ వేతనం ఇవ్వాలి. ప్రమాద భీమా, ఆరోగ్య భీమా, పెన్షన్ వంటి సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసారు.

# పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం సైకిల్, బియ్యం పంపిణీ



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 20** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థికంగా బలహీన స్థితిలో ఉన్న ఒక పేద విద్యార్థినికి సైకిల్‌తో పాటు 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. అలాగే పాఠశాలలోని ఇతర విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు పంపిణీ చేసి వారికి విద్యాపట్ల ప్రోత్సాహం కల్పించారు.

ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయుడు సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి హాజరై విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొని ఉపాధ్యాయుడు సతీష్ చేపట్టిన సేవా కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాలు చేపట్టిన ఉపాధ్యాయులు సతీష్ ను శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి ను శాలువా సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు. గికురు భాగ్య. రామన్న గూడెం సర్పంచ్ యూత్ నాయకులు గద్దల నవీన్. గంపల శివకుమార్. ఉపాధ్యాయులు పెద్దలు పాల్గొన్నారు

# ఈ నెల 26న నాగర్ కర్నూలు లో ఉచిత కంటి ఆపరేషన్ చికిత్స శిబిరం.. జిల్లావైద్యఆరోగ్యశాఖ,



**నాగర్ కర్నూలు జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 26న గురువారం నాడు ఉదయం 9నుండి 12గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం లోని గదినెంబర్ 102లో కంటిశిబిరం ఉదయం 9 నుండి 12గంటల వరకు వచ్చిన రోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి, అందులో అవసరమైన వారికి,క్యాటరాక్టు పొర గలవారికి ఉచితంగా కంటిఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు.రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లుతెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంటతెచ్చుకోవాలనితెలిపారు.

ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ,ఫోన్ నెంబర్

# మర్పల్లి మండల ముస్లిం సహోదరులకు రంజాన్ పండుగ శుభాకాంకలు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 20 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి మండల మైనార్టీ సహోదరులకు పవిత్రమైన రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్,పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస ప్రార్థనలో దేవుని ధ్యానంలోగడపడం మంచిదే అని తెలిపారు రంజాన్ మాసంలో బీదలకు సహాయం చేయడం ఆకలి ఉన్నవారికి ఆహారము ఇవ్వడం వస్త్రములు లేనివారికి నూతన వస్త్రములుసహాయం చేయడం బీదలకు వారికి కావలసిన సహాయం రంజాన్ మాసంలోఇలా చేయడం వల్ల అల్లా దువా ఆశీర్వాదం పొందడం దేవునితో ముఖాముఖి మాట్లాడడం ఇలాంటి అద్భుత కార్యాలు ఈ రంజాన్ మాసంలో జరుగుతాయని తెలిపారు పండగ సందర్భంగా ఒకరిని ఒకరు కలిసి సలాం పెట్టి ఒకరిని ఒకరుకౌగిలించుకొని ప్రేమ అనురాగాలతో పండగ జరుపుకోవాలని తెలిపారుముఖ్యంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా రంజాన్ పండుగ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియపరచడం జరుగుతుందని తెలిపారు

## ఈ రహదారి మీద ప్రయాణం అనంత లోకాలకు ఆ దారి ఈ రహదారి వెంబడి ప్రయాణించాలంటే జంకుతున్న జనం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి20(ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** జాతీయ రహదారి 161, సంగుపేట ఎక్స్ రోడ్ నుండి పుల్కల్ మండలం, ఎస్, ఇటిక్యాల, ముది మాణిక్యం, మీదుగా ముద్దాయి పేట,చౌరస్తా వరకు ఉన్నటువంటి రోడ్డు, గుంతల మయంగా ఉన్న గత (బిఆర్ఎస్) ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, మరింత ప్రమాదకరంగా మారింది, అయితే కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం వచ్చాక, మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆగమేఘాల మీద ఈ రోడ్డుకు నిధులు కేటాయించి, పనులు ప్రారంభించారు, సదురు కాంట్రాక్టర్, ఈ రోడ్డు పనులను కంకరవేసి,మధ్యలోనే వదిలేసి, వెళ్లిపోవడంతో, ఈ రహదారి మీదుగా భారీ లోడుతో ఉన్న, ముదిమాణిక్యం,నుండి వచ్చే సుద్ద లారీలు, ఎస్,ఇటిక్యాల,గ్రామ శివారులో ఉన్న ఎమ్మెస్ స్పిరిట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ,నుండి లిక్కర్ తో, కూడినటువంటి భారీ వాహనాలు, రైస్ మిల్లు నుండి వెళ్లే వాహనాలు, ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారాయి, ప్రతిరోజు ఈ రహదారి వెంబడి, జోగిపేట మార్కెట్ కు, ఏదో ఒక పని మీద, ఆటోలు ద్విచక్ర వాహనాలు తిరుగుతుంటాయి, భారీ లోడుతో ఉన్న లారీలు ఈ రోడ్డు మీదుగావెళుతుంటే, ఈ రోడ్డుమీద వేసినటువంటి కంకర యొక్క డస్టు, దుమ్ము పైకి లేచి, వచ్చి పోయే ద్విచక్ర వాహనాలకు ఆటోలకు, దారి కనపడకుండా దుమ్ము కళ్ళల్లో పడి ఇబ్బందులకు గురిచేస్తుంది, దీనివల్ల అనేక ద్విచక్ర వాహనదారులు అనేకసార్లు ప్రమాదాలకు గురై, ఆసుపత్రులకు లక్షలు వెచ్చించుకుంటున్నారు, ఈ రోడ్డు విషయమై పత్రికలలో పలుమార్లు కథనాలు వచ్చిన , అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు, స్థానిక మంత్రి ఇప్పటికైనా ఈ విషయం తెలుసుకొని, వెంటనే ఈ రోడ్డును బీటీ రోడ్డు వేయించాలని, పుల్కల్ మండల గ్రామల ప్రజలు కోరుతున్నారు.

# గ్యాస్ వినియోగదారులు నిబంధనలు పాటించాలి.

## గృహ అవసరాలకు గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకునే వినియోగదారులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

**మలుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి 20 03 2026**గ్యాస్ సిలిండర్ల కొరత, బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు అంటూ కొన్ని మీడియాల్లో వస్తున్న వార్తల నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని హెచ్.పీ గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ గోదాము ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గ్యాస్ సిలిండర్ల సరఫరా పై అక్కడి యాజమాన్యంతో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ బుకింగ్, సరఫరా ప్రక్రియలో ప్రజలు అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. గ్యాస్ బుకింగ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనల ప్రకారం ప్రతి సిలిండర్ బుకింగ్‌కు మధ్య 45 రోజుల గ్యాప్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ గడువు పూర్తికాకముందు మళ్లీ బుకింగ్ చేయడానికి ప్రయత్నిస్తే ఓటిపి నంబర్ రాదని, కాబట్టి ప్రజలు అనవసరంగా గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్దకు రావద్దని సూచించారు. గృహ అవసరాలకు గ్యాస్ బుకింగ్ సంబంధించి గతంలో వచ్చిన మెసేజ్లో ఉన్న తదుపరి బుకింగ్ తేదీ చూసుకుని ఆ తేదీకి మాత్రమే బుకింగ్ చేయాలని, గ్యాస్ బుక్ చేసిన వారికి సంబంధిత గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది నిర్దేశిత సమయంలోగా వినియోగదారుల ఇంటి వద్దకే వచ్చి సిలిండర్లను సరఫరా చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్ద గందరగోళం నివారించేందుకు ఓటిపి వచ్చిన వారికి ఒక లైన్ ఏర్పాటు చేసి సిలిండర్లను సరఫరా చేయాలన్నారు. అలాగే ఓటిపి రాని వారికి అవసరమైన సమాచారాన్ని అందించేందుకు ప్రతి గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ హెల్ప్ డెస్క్ వద్ద వినియోగదారులకు బుకింగ్ స్టేటస్, ఓటిపి సమాచారం, తదుపరి బుకింగ్ తేదీ, తదితర వివరాలను అందించాలన్నారు.

గ్యాస్ బుకింగ్‌కు సంబంధించి నిర్దేశిత గ్యాస్ బుక్ లోని కన్స్యూమర్ నెంబర్ తో రిజిస్టర్ అయిన



మొబైల్ నెంబర్ నుంచే వినియోగదారులకు ఓటిపి వస్తుందని, మొబైల్ నెంబర్ మార్పులు అనుమతించబడవని తెలిపారు. ఇది బ్లాక్ మార్కెటింగ్ నివారణ కోసం తీసుకున్న చర్యగా పేర్కొన్నారు. ప్రతి గ్యాస్ సిలిండర్‌కు ప్రత్యేక సీరియల్ నెంబర్ ఉంటుందని, సిలిండర్ దుర్వినియోగం లేదా ఇతరులకు మళ్లింపు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత వినియోగదారుడు మళ్లీ గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసుకున్నప్పుడు డెలివరీ సమయంలో ఇదివరకు ఇచ్చిన సిలిండర్ ను నంబర్ సరిచూసుకుని గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో అమ్ముకునే వారిపై అవసరమైతే పోలీస్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో 8 ఏజెన్సీల పరిధిలో గృహ అవసరాలకు సంబంధించి 86896, వాణిజ్య అవసరాలకు సంబంధించి 254 గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు సుమారు. 943 గృహ అవసరాల గ్యాస్ బుకింగ్ లు జరుగుతున్నట్లు చెప్పారు. జిల్లాకు రోజుకు సుమారు 942 గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని, గ్యాస్ కొరత ఎక్కడా లేదని స్పష్టం చేశారు. ప్రజలు భవిష్యత్తులో గ్యాస్ కొరత రావచ్చేమోనని అనుమానాలతో ముందుగానే బుక్ చేసుకోవడం వలన ఆయా గ్యాస్ ఏజెన్సీల వద్ద వినియోగదారులు సిలిండర్ల కోసం బారులు తీరాల్సి వస్తుందని పేర్కొన్నారు. వినియోగదారులు అపోహలను వీడి అనవసరంగా భయపడకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలోనే గ్యాస్ సిలిండర్ ల కోసం బుకింగ్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

గ్యాస్ సిలిండర్ల బుకింగ్ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రదేశాల్లో సమగ్ర వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారులకు ప్రతి రోజు గ్యాస్ సిలిండర్ల సరఫరా, బుకింగ్స్, ఫిర్యాదులపై నివేదికలు సమర్పించాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

కేజీబీవీలు, గురుకులాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు సిలిండర్ల కొరత లేకుండా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ వెంట డి ఎం సివిల్ సప్లయ్ క్రిష్ణ వేణి, డి టి విజయ్ కుమార్, సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులున్నారు.

## మర్పల్లి మండలముస్లిం సహోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 20 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి మండల మైనార్టీ సహోదరులకు పవిత్రమైన రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పట్లూర్ మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్,పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస ప్రార్థనలో దేవుని ధ్యానంలోగడపడం మంచిదే అని తెలిపారు రంజాన్ మాసంలో బీదలకు సహాయం చేయడం ఆకలి ఉన్నవారికి ఆహారము ఇవ్వడం వస్త్రములు లేనివారికి నూతన వస్త్రములుసహాయం చేయడం బీదలకు వారికి కావలసిన సహాయం రంజాన్ మాసంలోఇలా చేయడం వల్ల అల్లా దువా ఆశీర్వాదం పొందడం దేవునితో ముఖాముఖి మాట్లాడడం ఇలాంటి అద్భుత కార్యాలు ఈ రంజాన్ మాసంలో జరుగుతాయని తెలిపారు పండగ సందర్భంగా ఒకరిని ఒకరు కలసి సలాం పెట్టి ఒకరిని ఒకరుకౌగిలించుకొని ప్రేమ అనురాగాలతో పండగ జరుపుకోవాలని తెలిపారుముఖ్యంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా రంజాన్ పండుగ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియపరచడం జరుగుతుందని తెలిపారు

# సామాజిక వైద్యశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మలుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 20** ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలలో కలెక్టర్ తనిఖీరాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని సామాజిక వైద్య శాల (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) పరిశీలించారు ఆసుపత్రిలో సూపర్డెంట్ డాక్టర్ సురేష్ కుమార్ డి సి హెచ్ ఓ జగదీశ్వర రావు వైద్యశాలలో ఉన్న సమస్యలపై జిల్లా కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా వాజేడు వెంకటాపురం మంగపేట కన్నయ్య గూడెం మండలాల నుంచి లేబర్ కేసులు ఎక్కువ రావడం జరుగుతుందని గైనిక్ డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు

ఏజెన్సీ గ్రామాల ప్రజలందరికీ అందుబాటులో ఉండి వైద్యం అందించాలని ఎండాకాలం పై వడదెబ్బతో వచ్చే బాధితులకు మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అలాగే సామాజిక వైద్యశాలలోడయాలసిస్ సెంటర్ ను సందర్శించారు. డయాలసిస్ బాధితులతో వారి సమస్యలు తెలుసుకుని వారికి కావలసిన వసతులు మెటీరియల్స్ అందజేస్తానని అన్నారుఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ వాణి హెడ్ సిస్టర్స్ శారద నాగదేవి పాల్గొన్నారు

# విద్యాలయ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 20 :** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో కొనసాగుతున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని,ఈ క్రమంలో పాఠశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థుల హాజరు పట్టికలు,తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ...సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం



సకాలంలో పౌష్టిక ఆహారం,శుద్ధమైన త్రాగునీటితో పాటు నాణ్యమైన విద్య బోధన అందించాలని, పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, మురుగు కాలువల వ్యవస్థ, పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. మండల కేంద్రంలోని నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్ లను సందర్శించి మొక్కలు నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సకాలంలో నీటిని అందించి మొక్కలను పరిరక్షించాలని తెలిపారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి,పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, ఉపయోగకరమైన చెత్తను వేరుచేసి సెగ్రికేషన్ షెడ్లకు తరలించాలని తెలిపారు. ఈ అంశాల సమర్థవంతమైన నిర్వహణపై నిర్వాహకులను అభినందించారు. మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందిస్తూ నాణ్యమైన విద్య బోధన చేయాలని,విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.విద్యార్థులతో మాట్లాడుతూ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి, మధ్యాహ్న భోజనం నాణ్యత, సౌకర్యాల కల్పన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఏకాగ్రతతో చదివి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉన్నత స్థాయికి ఎదిగే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీ తీరును పరిశీలించి సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మొహమ్మద్ అబ్దుల్ హై,మండల పంచాయతీ అధికారి,పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 46 డివిజన్ లో రంజాన్ తోఫా పంపిణీ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి







**ఖమ్మం ప్రతినిధి మార్చి 20** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల స్థానిక 46 డివిజన్ జూబ్లీపుర సారధినగర్ లలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ అందించారు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్పొరేటర్ గారు ముస్లిం కుటుంబాలకు సేమియా ప్యాకెట్లు తదితర సామాగ్రి అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి నగర ఓబిసి అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్ నాయకులు ఎమ్మె రామకృష్ణ, బాల్దె నాగేశ్వరరావు గోనెల రవిశంకర్ ఎండి మస్తాన్, మీర్జా అజీజుల్లా బేగ్ తుపాకుల మధు, తుల్మా శ్రీనివాస్, రుద్ర సదానందం చిన్నం నరసయ్య, సెల్వం జ్ఞానేశ్వర్ మీరా సాహెబ్ నజీర్ గోనెల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## మార్చి 21న శ్రీ వేదనారాయణస్వామివారి ఆలయంలో మత్స్య జయంతి

తిరుపతి, 2026 మర్చి 20 నాగలాపురం శ్రీ వేదనారాయణస్వామివారి ఆలయంలో మార్చి 21వ తేదీన మత్స్య జయంతి ఘనంగా జరుగనుంది.ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొల్పి, తోమాల, అర్చన నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 7 నుండి 8.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేదనారాయణస్వామివారికి మత్స్య జయంతి ఉత్సవం (తిరువీధి ఉత్సవం) నిర్వహిస్తారు. ఉదయం 9 నుండి 11 గంటల వరకు శాంతిహోమం, ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఆలయ మాఢవీదులలో ఊరేగుతు భక్తులను అనుగ్రహిస్తారు.ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ సాయంత్రం ఆధ్యాత్మిక, భక్తి, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీ.ఆర్.ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత నామ





**ఖమ్మం ప్రతినిధి మార్చి 20 (ప్రజాబలం)** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రంజాన్ నెలకు ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరించారు. రంజాన్ మాసం త్యాగం, నియమం, సేవా భావానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు పాటిస్తూ ఈ పవిత్ర మాసం మనిషిలో సహనం, కరుణ, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీ సంక్షేమం కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి, ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం కట్టుబడి పని చేశారని ఈ సందర్భంగా నామ తెలియజేశారు. ముఖ్యంగా ముస్లిం సమాజం ఆర్థికంగా, విద్యా పరంగా వృద్ధి సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. షాదీ ముబారక్ పథకం ద్వారా పేద ముస్లిం కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందించినట్లు, మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించినట్లు వివరించారు. అలాగే మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్యా సహాయం, వృత్తి ఆధారిత శిక్షణ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. డ్రైవర్ ఎంపవర్మెంట్ (ఓనర్ కమ్ డ్రైవర్) పథకం కింద సబ్సిడీతో మైనారిటీ కార్పొరేషన్ ద్వారా యువతకు కార్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా తాను ఎంపీ గా గెలిచిన రెండు సార్లు కూడా 15వ, 17వ లోక్ సభల్లో మైనార్టీల సమస్యలు పైన మాట్లాడటం తో ముస్లిం రిజర్వేషన్స్ విషయమై నాటి కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన తీర్మానం ఆమోదించాలని పార్లమెంట్ సాక్షిగా పోరాటం చేసానని నామ గుర్తు చేసారు నాటి బీఆర్ఎస్ పాలన లో మసీదుల అభివృద్ధి దర్గాల సంరక్షణ, హజ్ యాత్రికులకు సౌకర్యాలు కల్పించడం వంటి చర్యలు తీసుకున్నారని నామ పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమణుల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని నామ తెల్పడంతో పాటు రంజాన్ పర్వదినం ప్రతి ఇంట ఆనందం ఆరోగ్యం శాంతి సంపద శుభ ఫలితాలు నింపాలని నామ ఆకాంక్షించారు

## 22 వ వార్షిక బ్రహ్మోత్సవాలు 2 వ రోజు పూజా కార్యక్రమాలు నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి (అయ్యప్ప రెడ్డి)



**ఖమ్మం ప్రతినిధి మార్చి 20 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల నాలుగవ డివిజన్ స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఆధ్వర్యంలో22 వ వార్షిక బ్రహ్మోత్సవాలు మన 4 వ డివిజన్ చౌకీదార్ అభివృద్ధి కోసం సమస్య లు పరిష్కారానికి ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటూ మీరు అభిమానించే నాయకుడి గా సేవలు అందిస్తూ మానవసేవ మాధవసేవ కై జీవితాన్ని అంకితం చేస్తున్న కార్పొరేటర్ ప్రజల తో అందుబాటులో ఉంటూ ప్రజల మన్నంలో పొందుతున్న దండా జ్యోతిరెడ్డి (అయ్యప్ప రెడ్డి) 4 వ డివిజన్ కార్పొరేటర్ ను పలువురు అభినందించారు

## భద్రాచలం సమీపంలో ఐదుగురు యువకులు గల్లంతు

ఆంధ్రతెలంగాణ సరిహద్దు ప్రాంతంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కూనవరం రోడ్డులోని కొల్లుగూడెం ఇసుక ర్యాంపు వద్ద స్నానానికి వెళ్లిన యువకుల్లో ఐదుగురు గల్లంతయ్యారు.స్థానిక సమాచారం ప్రకారం, భద్రాచలానికి చెందిన మొత్తం ఏడుగురు యువకులు నదిలో స్నానానికి దిగగా, ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. అయితే మిగతా ఐదుగురు నీటిలో కనిపించకుండా పోయినట్లు తెలుస్తోంది.ఈ ఘటన చోటుచేసుకున్న ప్రదేశం ఆంధ్ర?తెలంగాణ సరిహద్దు ప్రాంతంగా ఉండడంతో, అది ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు.

# వెలుగుమట్ల నిర్వాసితులందరికీ ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇవ్వాలని డిమాండ్

## ఈనెల 22న ఖమ్మం నగరం బందును జయప్రదం చేయండి

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ

**ఖమ్మం ప్రతినిధి మార్చి 20 (ప్రజాబలం)** ఖమ్మం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో వెలుగుమట్ల నిర్వాసితులకు ఇల్లు నిర్మించాలని కోరుతూ ఈనెల 22న బందును జయప్రదం చేయాలని ఖమ్మం కోర్టు నుంచి మయూరి సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ



సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి మధు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ. వెలుగుమట్ల నవోదయ కాలని పరిధిలో 62 ఎకరాల ఏడుకుంటల భూదాన భూమి ఉన్నది. అందులో పేద ప్రజలు గత పది సంవత్సరాల నుండి ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్నారు మిగిలిన 31 ఎకరాల రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్వాధీనంలో ఉన్నది ఈ భూమి గురించి పాలకులు నోరు మెదపడం లేదు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఫిబ్రవరి 24వ తేదీ న తెల్లవారి జామున 2000 పైగా పోలీసు డిపార్ట్మెంట్ మరియు మున్సిపాలిటీ బలగాలను మోహరించి ఇళ్లను కూల్చి వేయడం జరిగింది ఇందిరమ్మ రాజ్యం అంటూ ఇళ్లను కూల్చి వేయడమే ప్రభుత్వం పని ప్రజలపైకి రాజ్యాంగం విరుద్ధంగా ఉసిగొల్పడమే ఇదంతా ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు ఉన్నారు పేద ప్రజల ఈ ప్రభుత్వం మంత్రులను వారి ఆస్తులను అంతస్తులను అడగడం లేదు ఇండ్లను కూల్చివేయబడిన వెయ్యి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి అదే స్థలంలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వారు అన్నారు కేవలం వెలుగుమట్ల ప్రాంతంలో కొంతమందికే ఇండ్లను శాంక్షన్ చేసి మిగతా వాళ్ళను రోడ్డు పాలన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు వెలుగుమట్ల నిర్వాసితులు ఇండ్లు కూల కొట్టిన వారికి ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 22వ తారీఖున ఖమ్మం నగరం బందు పిలుపునివ్వడం జరిగింది. వ్యాపార వాణిజ్య వర్గాలు ఖమ్మం నగరంలో అన్ని వర్గాల ప్రజలను ఈ బందును జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని వెలుగుమట్ల నిర్వాసిత ప్రజలకు అండగా నిలబడాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు రాజేంద్రప్రసాద్ వెంకట్రాంరెడ్డి వై ప్రకాష్ కాసిం రమేష్ యం గిరి పాముల మోహ న్ రావు లక్ష్మక్క సుదర్శన్ పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు ఉమాశంకర్ పిఓడబ్ల్యు జిల్లా నాయకులు సంఘక్కా అన్నపూర్ణ, బుర్ర సైదులు పి నాగయ్య నిర్వాసితులు గాడి పల్లి రమాదేవి మంజుల రాజమ్మ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ముద్దసాని వేణు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ ఇన్చార్జి మార్చి 20 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలోని ముద్దసాని వేణుకు మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దసాని వేణు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముద్దసాని వేణు మాట్లాడుతూ...మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు లో ఆశీస్సులతో జిల్లా కాంగ్రెస్ పార్టీకి ప్రధాన కార్యదర్శి రావడం సంతోషమని తెలిపారు.నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పజెప్పిన స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా నాయకులు,మండల [illegible] నాయకులకు,కార్యకర్తలకు,యువ నాయకులకుల తోపాటు,నాపై నమ్మకంతో వచ్చిన బాధ్యతను నిర్వహిస్తానని తెలిపారు.





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** శుక్రవారంనాడు ఖైరతాబాద్ జిల్లా డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మోతె రోహిత్ ముదిరాజ్ ని జిల్లా కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రటరీ గా బద్దం సతీష్ గౌడ్ , ధనరాజ్ ని సెక్రెటరీ గా, జీత్తు శ్రీనివాస్ ను సెక్రెటరీ గా విజిత రెడ్డి ని ప్రధాన కార్యదర్శి గా నియామకం చేసినందులకు మర్యాద పూర్వకంగా కలిసి స్వామి వివేకానంద ప్రతిమ, శాలువాతో సత్కరించి ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలుపడం జరిగింది, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, రాజకుమార్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు

## తెలుగుగంగ కాలువలో మృతదేహం లభ్యం

నెల్లూరు మూడు రోజుల క్రితం చాగణం గ్రామానికి చెందిన బంకాపురి మణికంఠ(20) అనే యువకుడు కనపడకుండా పోగా అతని మృతదేహం తెలుగుగంగ కాలువలో లభ్యం నెల్లూరు జిల్లా సైదాపురం మండలం చాగణం గ్రామానికి చెందిన బంకాపురి మణికంఠ(20) వా/రా సుబ్బయ్య అనే యువకుడు మంగళవారం సాయంత్రం నుండి కనిపించడం లేదంటూ కుటుంబ సభ్యులు సైదాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, అనంతరం గాలింపు చర్యల్లో భాగంగా యువకుడు బైక్ జోరెపల్లి తెలుగు గంగ కాలువ సమీపంలో ఉన్నట్టు గుర్తించి కాలువ వెంబడి వెతకగా రెండు రోజుల తర్వాత మణికంఠ మృతదేహం నీటిలో తేలియాడుతూ కనిపించడంతో మృతదేహాన్ని వెలికి తీసి గురువారం పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించారు .. మృతికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com